తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గర్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
10 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 174
పేజీలు : 12
వెల రూ.5.00


Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే..

- తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు
- చెన్నమనేనికి రూ.30 లక్షల జరిమానా విధింపు

హైదరాబాద్,తరంగాలు
వేములవాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేశ్ కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రమేశ్ జర్మన్ పౌరుడేనని హైకోర్టు నిర్ధారించింది. పౌరసత్వం కేసులో దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. -మిగతా 3 లో



## తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

### 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు

హైదరాబాద్,
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును -మిగతా 3 లో




## ఆర్బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా

- నేటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం
- సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్ గా సేవలు అందించనున్నారు

న్యూఢిల్లీ తరంగాలు
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ -మిగతా 3 లో



## ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా
# తెలంగాణ తల్లి

- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- ఇకనుంచి డిసెంబర్ 9ననే తెలంగాణ ఆవిర్భావం
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు.. మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ తరంగాలు
డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. -మిగతా 3 లో





## అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన

### పార్లమెంట్ ఎదుట ఎంపీల ఆందోళన

న్యూఢిల్లీ, తరంగాలు
పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ వ్యవహారంపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలంతా నిరసనకు దిగారు. -మిగతా 3 లో




## తెలంగాణ ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

- ఎక్కడైనా తల్లికి కిరీటం ఉంటుందా
- తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ
- విగ్రహ ఏర్పాటు, రూపకల్పనపై అసెంబ్లీలో మంత్రుల వివరణ

హైదరాబాద్,తరంగాలు
తెలంగాన తల్లి రూపం, విగ్రహ ఏర్పాటుపై సిఎం రేంవత్ రెడ్డి చేసిన ప్రకటనపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ సాగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు అన్నారు. సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ..ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో స్వయంగా -మిగతా 3 లో

## కెనడా, మెక్సికోలకు ట్రంప్ చురకలు



- రాయితీలు ఎందుకు ఇవ్వాలని దెప్పి పొడుపు
- దాని బదులు అమెరికాలె చేరాలని సూచన

వాషింగ్టన్,తరంగాలు
అధికారం చేపట్టడానికి మరికొద్ది రోజుల ముందే ట్రంప్ తన మనోభావాలను, చర్యలను మెల్లగా బయటపెడుతున్నారు. -మిగతా 3 లో

# అదానీ, రేవంత్ భాయ్ భాయ్..



- అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!
- బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు
- పోలీసులను నిలదీసిన కేటీఆర్
- కేటీఆర్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

హైదరాబాద్,తరంగాలు
తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ లొల్లి జరిగింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న టీ షర్టులను ధరించి అసెంబ్లికి రావడంతో.. బీఆర్ఎస్ సభ్యులను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేటువద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా చేశారు. అటు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, -మిగతా 3 లో


# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16 వరకు వాయిదా



హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు అందరూ రావాలంటూ సభాముఖంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం నమూనా అంశంపై వివరణ ఇచ్చారు. విగ్రహం నమూనా మార్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా జరుపుకోవాలని సభలో నిర్ణయించారు. అనంతరం సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# నీతా ముఖేశ్ అంబానీకి.. సీఎన్బీసీ-టీవీ18 అవార్డు




ముంబై, తరంగాలు

రిలయన్స్ ఫౌండేషన్ వ్యస్థాపక చైర్‌పర్సన్ నీతా ముఖేశ్ అంబానీకి.. సీఎన్బీసీ-టీవీ18 అవార్డు దక్కింది. ఇండియా బిజినెస్ లీడర్ అవార్డులను శనివారం ముంబైలో అందజేశారు. ఔట్‌స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు బ్రాండ్ ఇండియా అవార్డును నీతా అంబానీ గెలుచుకున్నారు. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా ఆమె అవార్డును స్వీకరించారు. ఈ విషయాన్ని రిలయన్స్ ఇండస్ట్రీ సంస్థ తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది.నీతా అంబానీ ఓ విజినరీ వ్యక్తి అని, ఆమె దాతృత్వానికి ప్రతీక అని, కళాపోషకురాలు అని, లక్షలాది మందికి ఆమె దిక్సూచి లాంటి వ్యక్తి అని రిలయన్స్ సంస్థ తన ట్వీట్‌లో తెలిపింది. అన్ని అంశాల్లోనూ ఆమెకు నాయకత్వ లక్షణాలు ఉన్నట్లు చెప్పింది. అనేక పాత్రలను ఆమె ఈజీగా పోషించగలదని వెల్లడించింది. అణగారిన వర్గాలకు విద్యను అందించడం.. సామాజిక స్పృహ కలిగి ఉన్న వ్యక్తి అని రిలయన్స్ సంస్థ పేర్కొన్నది. భారతీయ కళలు, సంస్కృతికి ఆమె అనేక సేవలు చేశారు. నీతా ముఖేశ్ అంబానీ కల్చరల్ సెంటర్ ద్వారా ఆమె కళలకు ఓ ప్లాట్‌ఫాం క్రియేట్ చేసినట్లు అవార్డుల బృందం పేర్కొన్నది.

# రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు..

జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ ఘటన



న్యూఢిల్లీ,తరంగాలు

ఈ మధ్య కాలంలో రోడ్లపై పరుగులు పెడుతుండగానే వాహనాల్లో మంటలు చెలరేగుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. బస్సులు, కార్లు, బైకులు అన్న తేడా లేకుండా అన్ని రకాల వాహనాలు ఇలాంటి అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్నాయి. కొన్ని ఘటనల్లో భారీగా ప్రాణ నష్టం కూడా జరిగింది. మెజారిటీ ఘటనల్లో మాత్రం ప్రాణ నష్టం తప్పింది. తాజాగా అలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది. రోడ్డుపై రయ్యిమని దూసుకెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కారును ఆపేసి బయటికి పరుగులు తీశాడు. ఆ తర్వాత మంటలు మరింత చెలరేగడంతో కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

# బంగ్లాదేశ్‌లో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలు

-రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదు
-విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులు రుకుంటారా?
-కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా బెంగాల్ కట్టుబడి ఉంది
-పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ



పశ్చిమ బెంగాల్ తరంగాలు

పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమకు హక్కు ఉందంటూ బంగ్లాదేశ్ నేతలు చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులేమైనా లాలీపాప్ తింటూ కూర్చుంటారా? అని చురక అంటించారు. ఇలాంటి వ్యవహారాల్లో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పశ్చిమ బెంగాల్ కట్టుబడి ఉంటుందన్నారు.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఆమె మాట్లాడారు. బంగ్లాదేశ్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావించారు. బంగ్లాదేశ్‌లో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. సంయమనం పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన దేశ విదేశాంగ కార్యదర్శి ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉన్నారని, అనవసరంగా ఇక్కడి వారు ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దన్నారు.బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, అక్కడి నేతల వ్యాఖ్యలను బెంగాల్‌లోని ఇమామ్‌లు కూడా ఖండిస్తున్నట్లు చెప్పారు. అక్కడ పరిస్థితులు మరింత దిగజారితే అక్కడి మన బంధువులు, మిత్రులపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఏదైనా మాట్లాడితే సంయమనం పాటించాలన్నారు. పరిస్థితులు దిగజారకుండా చూడాలన్నారు. పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమ దేశానికి హక్కులు ఉన్నాయని ఇటీవల ఢాకాలో ఏర్పాటు చేసిన సభలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఇది చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణలో పౌరసేవలు మరింత సులభతరం

-సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి
-యాప్ ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ




హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.

# భార్యను హత్య చేసి..ఇప్పుడు ఆత్మహత్య

పాశ్చాత్తాపంతో తట్టుకోలేక బలవన్మరణం



చిత్తూరు, తరంగాలు

పశ్చాత్తాపం చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామంలో తలెత్తుకు తిరిగే పరిస్థితి లేకపోవడంతో భర్త ఆత్మహత్య చేసుకున్నాడు,. ఈ ఘటన చిత్తూరు జిల్లా రామకుప్పం మండల పరిధిలో ఆదివారం వెలుగు చూసింది.రామకుప్పం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బైపరెడ్లపల్లికి చెందిన గంగిరెడ్డి, సుజాత దంపతులకు పదేళ్ల కిందట వివాహం జరిగింది. బతుకుదెరువు కోసం బెంగళూరులో స్థిరపడి కూరగాయల వ్యాపారంతో జీవనం సాగించేవారు. ఆరునెలల క్రితం భార్యాభర్తల మధ్య ఏర్పడిన స్పర్ధల కారణంగా ఘర్షణ జరిగింది. క్షణికావేశంలో గంగిరెడ్డి భార్య సుజాతపై కత్తితో దాడి చేయడంతో ఆమె మృతి చెందింది. బెంగళూరులోనే అతను పోలీసులకు లొంగిపోయాడు. ఆరునెలలు జైలుశిక్ష అనుభవించి శనివారం బెయిల్‌పై విడుదలయ్యాడు. శనివారం రాత్రి స్వగ్రామం వచ్చాడు. పిల్లలతో కలిసి భోజనం చేశాడు. ఉదయం లేచిచూసే సరికి తండ్రి కనిపించకపోవడంతో చుట్టుపక్కల గాలించారు. చివరకు సుజాత సమాధి వద్ద పక్కనే ఉన్న చెట్టుకు గంగిరెడ్డి(48) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు.

# మూడ్రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో పర్యటించనున్నారు. డిసెంబర్ 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మొదట వ్యక్తిగత పనుల నిమిత్తం రాజస్థాన్‌లోని జైపూర్ వెళ్ళనున్నారు. ఆ తర్వాత రెండు రోజులు ఢిల్లీలో పర్యటిస్తారు. ఢిల్లీలో తెలంగాణకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల మంత్రులు, అధికారులతో చర్చిస్తారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతోనూ ఆయన సమావేశమవుతారు. కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై ఢిల్లీ పెద్దలతో చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీ వరకు వాయిదా పడ్డాయి ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు కూడా ముఖ్యమంత్రితో ఢిల్లీకి వెళ్లే అవకాశముంది.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి

(మొదటి తరువాయి)

శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన

(మొదటి తరువాయి)

ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలకు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు హాజరుకాలేదు. కాగా, కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. ముఖ్యంగా శివసేన (యూబీటీ), టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీలు శనివారం మమత చేసిన ప్రకటనపై స్పందించాయి. పరోక్షంగా ఆమెకు మద్దతు తెలిపి, కూటమిలో నాయకత్వ మార్పు చేపట్టాలన్న సంకేతాలు ఇచ్చాయి. దానికి తోడు ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కూటమి పరాజయం, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఒకే అంశం(అదానీ అవినీతి)పై కాంగ్రెస్ కేంద్రాన్ని నిలదీయడం, అధికార పార్టీ సభను వాయిదా వేయడం తదితర అంశాలు కూటమిలోని మిగతా పార్టీలకు ఏమాత్రం రుచించడం లేదు. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్‌ను తప్పించాలని కొన్ని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.

# అదానీ, రేవంత్ భాయ్ భాయ్..

(మొదటి తరువాయి)

ఎమ్మెల్సీలను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'ఢిల్లీలో అదానితో కుస్తీ.. గల్లీలో దోస్తీనా. రేవంత్ రెడ్డి ఎంత చెప్పినా వినడం లేదు. అందుకే టీషర్టులు ధరించి అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేయబోతున్నాం. తెలంగాణ తల్లి మాది. కాంగ్రెస్ తల్లి మీది. బతకమ్మ తీసి.. చేయి గుర్తు పెడతారా' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల.. హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆదానీ దొంగ అని, అవినీతి చేసిందని రాహుల్ గాంధీ తిడితే.. రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటడు. అలయ్ బలయ్ చేసుకుంటడు. ఆదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయం' హరీష్ ప్రశ్నించారు. 'వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలియచేస్తుంటాయి. అడ్డుకోవడం దుర్మార్గం. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి? పార్లమెంట్ లో రాహుల్, ప్రియాంకలు ఆదానీ, మోదీ భాయి భాయి అనే స్లోగన్స్‌తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి.. నువ్వు తప్పు చేసినవు కాబట్టే నీకు భయం' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలే
# మాకు ముఖ్యం

(మొదటి తరువాయి)

ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు.. సభకు వచ్చి శుభాకాంక్షలు చెప్పేది పోయి.. బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వారికి తెలంగాణపై ప్రేమ లేదని, సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు- మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్లు మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన ఆస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బు÷-లలెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు. ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు.

# చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే..

(మొదటి తరువాయి)

ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ కు రూ. 30 లక్షల జరిమానా విధించింది. రూ. 25 లక్షలు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు చెల్లించాలని, మరో రూ. 5 లక్షలు హైకోర్టు న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది. నెలలోపు జరిమానా చెల్లించాలని స్పష్టం చేసింది.చెన్నమనేని జర్మనీ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని కోర్టు తీర్పు ఇచ్చింది. తప్పుడు పత్రాలతో గత 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించారని వ్యాఖ్యానించింది. తప్పుడు సమాచారంతో చెన్నమనేని రమేశ్ ఎన్నికల్లో పోటీ చేశారని కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రమేశ్ వేములవాడ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు గెలుపొందారు. 2009లో తెలుగుదేశం పార్టీ నుంచి, ఆ తర్వాత ఉపఎన్నికతో కలిపి 2010 నుంచి 2018 వరకు మూడుసార్లు విజయం సాధించారు. చట్టం ప్రకారం భారతీయ పౌరులు కాని వారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు లేదా ఓటు వేసేందుకు అవకాశం లేదు. మాజీ ఎమ్మెల్యే రమేశ్ జర్మన్ పాస్‌పోర్ట్‌ను కలిగి ఉన్నారని, అది 2023 వరకు చెల్లుబాటులో ఉందని 2020లో కేంద్రం తెలంగాణ హైకోర్టుకు తెలియజేసింది. అయితే రమేశ్ తన దరఖాస్తులో వాస్తవాలను దాచిపెట్టిన కారణంగా భారతీయ పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. రమేశ్ తప్పుడు పత్రాలతో భారత ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ హైకోర్టుకు తెలిపింది. హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలను సవాల్ చేస్తూ రమేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జర్మన్ పాస్‌పోర్ట్ సరెండర్‌కు సంబంధించిన వివరాలను, జర్మన్ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు రుజువు చేస్తూ అఫిడవిట్‌ను దాఖలు చేయమని హైకోర్టు రమేశ్ ను ఆదేశించింది. ఈ కారణంతో 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రమేశ్ ఉపఎన్నిక విజయాన్ని రద్దు చేసింది. దీంతో రమేశ్ సుప్రీం కోర్టును ఆశ్రయించి స్టే విధించింది. స్టే అమల్లో ఉండగానే 2014, 2018 ఎన్నికల్లో చెన్నమనేని ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు.

# తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

(మొదటి తరువాయి)

డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.

## ఆర్బీఐ కొత్త గవర్నర్ గా
# సంజయ్ మల్హోత్రా

(మొదటి తరువాయి)

మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్ గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

# కెనడా, మెక్సికోలకు ట్రంప్ చురకలు

(మొదటి తరువాయి)

కెనడా, మెక్సికోలు అమెరికాలో విలీనం కావడం మంచిదని సూచిస్తున్నారు. పొరుగు దేశాలు పొందుతున్న రాయితీలపై అమెరికాకు కాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పైవిధంగా స్పందించారు. కెనడా, మెక్సికో దేశాలకు భారీఎత్తున రాయితీలు ఇవ్వడం కంటే ఆ రెండు అమెరికా రాష్ట్రాలైతే సరిపోతుందని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. 'కెనడాకు ఏటా 100 బిలియన్ డాలర్లకు పైగా రాయితీలు కల్పిస్తున్నాం. ఇక, మెక్సికోకు 300 బిలియన్ డాలర్ల సబ్సిడీ ఇస్తున్నాం. ఎందుకు ఆ దేశాలకు మనం రాయితీలు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. దానికంటే ఆ రెండు దేశాలు అమెరికాలో విలీనమైతేనే మంచిదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అక్రమ వలసదారులను కట్టడి చేయకపోతే కెనడా, మెక్సికో దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తానని కాబోయే అధ్యక్షుడు ఇదివరకే హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఫ్లోరిడాకు వచ్చి ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఆ సమయంలో టారిఫ్‌లు, సబ్సిడీల అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణా కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా.. అమెరికా 51వ రాష్ట్రంగా చేరాలని ఆయన ట్రూడోకు చురకలు అంటించినట్లు వార్తలు వచ్చాయి.

## సంపాదకీయం

# కాలం తాకిడిలో సోషలిజం స్ఫూర్తి


దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాజ్యాంగ వజ్రోత్సవం ముందురోజైన నవంబర్ 25న ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని చెప్పాలి. రాజ్యాంగం అవతారిక (ప్రియాంబుల్)లో 42వ సవరణ ద్వారా చేర్చిన సెక్యులర్, సోషలిస్ట్ పదాలను తొలగించాలంటూ దాఖలైన కేసును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజయ్‌ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో.. ఆ రెండు పదాల స్ఫూర్తిపై గత కొంత కాలంగా కొందరు చేస్తున్న అసంబద్ధ వాదనలను, వారు వ్యాప్తి చేసిన అయోమయాన్ని పటాపంచలు చేసినట్లయింది. దేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరిస్తూ రాజ్యాంగ పీఠికలో 'సోషలిజం' అని, కొన్ని మతాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ 'సెక్యులర్' అని పేర్కొనడం హిపోక్రసీ (కపటత్వం) అని కొందరి వాదన. అందువల్ల ఆ రెండు పదాలను తొలగించాలంటూ 2020లో సుప్రీంకోర్టులో ఓ వ్యక్తి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దానికి అనుబంధంగా మాజీ రాజ్యసభ సభ్యులు సుబ్రమణ్యస్వామి కూడా మరొక దావా వేశారు. ఈ రెండింటిని కలిపి విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం సరైన సమయంలో సరైన తీర్పును ఇచ్చింది. తెలుగులో స్వామ్యవాదంగా పేర్కొనే సోషలిజం పెట్టుబడిదారీ విధానానికి పూర్తి వ్యతిరేకమని చాలామంది భావన. పెట్టుబడిదారీ విధానంలో సామాన్యులు నష్టపోతారని, సంపన్నులకే లాభం అని, అదే సోషలిస్ట్ సమాజంలో అయితే వర్గ విబేధాలు లేకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని అనేక సంవత్సరాలపాటు ప్రచారం జరిగిన మాట నిజం. నిజానికి 'సోషలిజం'కు విస్తృతార్థం ఉంది. దానిని గ్రహించలేనివారు దానిని తప్పుగా అన్వయించుకొని ఆ పదాన్ని, అదేవిధంగా సెక్యులర్ అనే పదాన్ని రాజ్యాంగ పీఠిక నుంచి తొలగించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తీర్పు వెలువరించిన న్యాయమూర్తులు సోషలిజం లేదా సోషలిస్ట్ అనే పదాల విస్తృతార్థాన్ని చక్కగా విడమర్చి వివరిస్తూ.. "సంక్షేమ రాజ్యానికి కట్టుబడి ఉండటం, సమాన అవకాశాలకు భరోసా ఇవ్వడం సోషలిజం విధానంగా చూడాలి. రాజ్యాంగ పీఠికలో 'సోషలిస్ట్' అనే పదం ఉన్నంత మాత్రాన ఏదో ఒక ప్రత్యేక ఆర్థిక విధానాన్ని అనుసరించాలని నిర్దేశించడం కాదు" అని చెప్పారు సోషలిజం అనే భావనను చాలామంది పొరపాటుగా అర్థం చేసుకోవడం వెనుక చారిత్రక నేపథ్యం ఉంది. ముఖ్యంగా, బ్రిటన్, అమెరికాలు అనుసరించిన ఆర్థిక విధానాన్ని పెట్టుబడిదారీ విధానంగా, సోవియట్ రష్యా అనుసరించిన విధానాన్ని సోషలిస్ట్ విధానంగా పిలుచుకోవడం జరిగింది. 20 శతాబ్ది ప్రథమార్థంలో, అంటే భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత్‌తోసహా ప్రపంచంలోని అనేక దేశాలు పలు పోరాటాలు చేశాయి. వర్ణవివక్ష, అణచివేత, హక్కుల ఉల్లంఘన, ఆర్థిక దోపిడీకి పాల్పడిన బ్రిటీష్ పాలకుల విధానాలను ఒక్క భారత్‌లోనే కాదు.. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా దేశాలు అనేకం తీవ్రంగా వ్యతిరేకించాయి. అదే సమయంలో సోవియట్ రష్యాలో కార్మికవర్గం సంఘటితమై జరిగిన విప్లవం ఈ దేశాలకు స్ఫూర్తి నందించింది. పేదరికం, పీడన, బానిసత్వం వదిలించుకోవడానికి ఉద్యమాలే మార్గంగా భావించి ఆ బాటనే పట్టాయి. రెండవ ప్రపంచయుద్ధంలో 'ఫాసిజం' ఓటమి చెందడంతో సోవియట్ రష్యా అనుసరించే సోషలిస్ట్ నమూనాకు తృతీయ ప్రపంచ దేశాలో సానుకూలత వ్యక్తం అయింది. అదొక ఆదర్శవాద విధానంగా చూడబడింది. ఆ సమయంలోనే దేశంలో ఉవ్వెత్తున ఎగసిన జాతీయోద్యమంలో పాల్గొన్న వ్యక్తులు, పార్టీల కారణంగా పలు రకాల విధానాలు, పద్ధతులు కలగలిసినప్పటికీ ప్రధానంగా స్వామ్యవాద భావనలు, స్వామ్యవాద విలువలే ప్రజల్ని ఎక్కువగా ఆకర్షించాయి. జాతీయతా భావన అందరిలో పెల్లుబుకింది. స్వాతంత్రోద్యమంలో ప్రధాన భూమిక వహించిన కాంగ్రెస్ పార్టీ 1931లో చేసిన కరాచీ తీర్మానంలో చాలా స్పష్టంగా తమ విధానాన్ని ప్రకటించింది. దేశానికి స్వాతంత్ర్యం సాధించిన తర్వాత దేశ ప్రజల సామాజిక, ఆర్థిక సమానత్వానికి కట్టుబడి పని చేస్తామని తీర్మానించింది. స్వతహాగా సోషలిస్ట్ భావాలు గలిగిన డా? బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించే బాధ్యత స్వీకరించిన సందర్భంలో "దేశ ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యల పరిష్కారానికి సోషలిజం నిజమైన ఔషధాన్ని అందించగలదు" అని అన్నారు. రాజ్యాంగసభలో జరిగిన వాడివేడీ చర్చల సందర్భంగా డా? బి.ఆర్. అంబేడ్కర్ తన వాదన వినిపిస్తూ "ఆర్థిక విధానం ఎంచుకొనే స్వేచ్ఛను ఇవ్వకుండా భవిష్యత్ తరాల చేతులు కట్టేయడం సరికాదు" అని అన్నారు. దేశ ప్రజలకు ఆర్థిక, సామాజిక న్యాయం చేయడం అనే లక్ష్యం సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం ద్వారానే నెరవేరుతుంది కనుక ప్రత్యేకంగా 'సోషలిస్ట్' పదాన్ని రాజ్యాంగ పీఠికలో చేర్చలేదు. అయితే, ఎమర్జెన్సీ సమయంలో నాటి దేశ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చొరవతో పార్లమెంట్ రాజ్యాంగానికి 42వ సవరణ చేసి రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలు చేర్చారు. ఆ సవరణ జరిగిన 44 సంవత్సరాల తర్వాత రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిజం పదాలను చేర్చడాన్ని తప్పుపడుతూ 2020లో సుప్రీంకోర్టులో కేసు వేయడంతోనే మళ్లీ 'సోషలిజం' స్ఫూర్తిపై గత 4 ఏళ్లుగా చర్చలు, వాదోపవాదాలు చోటుచేసుకొన్నాయి. ప్రముఖ న్యాయవాది నానీఫాల్కీవాలా మన దేశంలో 'సోషలిజం' తప్పుగా బ్రాండ్ అయింది అని అన్నారు 1972లో. దేశంలోని పేదరికాన్ని సమానంగా పెంచడమే 'సోషలిజం'గా చెలామణి అవుతోందని వెటకారంగా అన్నారు. 'గరీబీ హటావో' (పేదరికాన్ని పారద్రోలాలి) అని ఇందిరాగాంధీ పిలుపునిస్తే.. కొందరు అమీరీ హటావో (సంపదను పారద్రోలాలీ) అని అర్థం చేసుకొంటున్నారని నానీఫాల్కీవాలా చమత్కరించారు. దేశ స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ దేశంలో 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ'కు బాటలు పర్చినప్పటికీ దశాబ్దాలపాటు దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి నామమాత్రంగానే పెరిగింది. నెహ్రూ అనుసరించిన విధానాన్ని కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకించాయి. కమ్యూనిస్టు పార్టీ రెండుగా విడిపోయిన తర్వాత ఒకరు చైనా నమూనాను, మరొకరు సోవియట్ రష్యా నమూనాను సమర్థించారు. సోషలిజం విధానమే ఆదర్శప్రాయమైందన్న అభిప్రాయాన్ని కమ్యూనిస్టులు ప్రచారం చేశారు. 'సోషలిజం' పెట్టుబడిదారీ

# టీకప్పులో తుఫాను!




ప్రాంతం, భాష, కులం తదితర ప్రాతిపదికల మీద ఏర్పడే సంఘాలు ఎక్కడైనా సరే%-% తమ అస్తిత్వ పరిరక్షణ కోసం పుడతాయి. ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు తోడుగా నిలవడం ద్వారా బలపడతాయి. ఆ సంఘాలు ఎదిగిన తర్వాత వాటి కార్యక్షేత్రం విస్తరిస్తుంది. అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం, తమ సంఘానికి మూలమైన లక్షణాన్ని మరింత సుసంపన్నం చేసుకునే దిశగా అడుగులు వేయడం చేస్తాయి. అమెరికాలో తెలుగువారు స్థిరపడడం మొదలైన తర్వాత, తమను తాము ఐక్యంగా ఉంచుకుంటూ, బలంగా ఆత్మవిశ్వాసంతో కనిపించడానికి తొలి తెలుగు సంఘంగా తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) ఆవిర్భవించింది. తర్వాతి కాలంలో ఇతర సంఘాలు అనేకం యావత్తు అమెరికా కార్యక్షేత్రంగానూ, అమెరికాలో వివిధ ప్రాంతాలవారీగానూ కూడా పుట్టుకొచ్చాయి. అనేక తెలుగు సంఘాలు తమదైన మార్గాల్లో కార్యశీలతను నిరూపించుకుంటున్నాయి. అయితే అందరి సమష్టి లక్ష్యం మాత్రం ఒక్కటే. అమెరికాలోని తెలుగువారికి అండగా ఉండడం, అలాగే తెలుగు ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధికి తమవంతు చేయూతను అందించడం. అమెరికాలోని తెలుగువారికి ఏ ఆపద వచ్చినా మొదటగా గుర్తుకు వచ్చేది తానా. ఇది అమెరికాలో ఆవిర్భవించిన తొలి తెలుగు సంస్థ. తొలినాటి నుంచి ఇవాళ్టివరకు అటు అమెరికా లోనూ, ఇటు తెలుగు నేల మీదా నిరుపమానమైన సేవలు అందిస్తూనే ఉంది. అలాంటి తానాలో నిధుల వినియోగానికి సంబంధించి ఇప్పుడు టీకప్పులో తుఫాను లాంటి ఒక వివాదం రేగింది. అది సర్దుకునే క్రమంలో యావత్ అమెరికాలోని తెలుగు సంఘాల మీద బురద చల్లి వికృతానందం పొందే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు సంఘాల పాత్రను, సేవా ప్రస్థాన క్రమాన్ని గుర్తుచేసుకోవడం అవసరం. ఇక్కడి తెలుగువారికి అనేక రీతులుగా అండగా ఉండడంతో పాటూ, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటూ%-% ప్రమాదవశాత్తూ తెలుగువారు ఎవరైనా వివిధ కారణాలతో చనిపోయినప్పుడు వారిని స్వదేశానికి పంపించడంలో అనేక సంవత్సరాలుగా తానా టీమ్ స్క్వేర్ చేస్తున్న కృషి ఎనలేనిది. బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు అందించే అనుపమాన సాయం ఇది. అదేవిధంగా తానా రెండు తెలుగు రాష్ట్రాలకు అనేక సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నది. రహదారుల నిర్మాణం, పాఠశాలలకు కంప్యూటర్లు, ఉచిత వైద్యశిబిరాలు, చైతన్య స్రవంతి పేరుతో రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇలా అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అదేవిధంగా నాట్స్, ఆటా, నాటా మొదలైన తెలుగు సంస్థలు అమెరికాలో తెలుగు సంస్కృతిని కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్నాయి అమెరికాలోని తెలుగు సంఘాలు సాహిత్య, భాషాసేవలో చేస్తున్న కృషి ప్రత్యేకమైనది. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న కృషి కంటె విశిష్టమైన కృషి అమెరికాలోని ఈ తెలుగు సంఘాలు నిర్వహిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. తానా అమెరికాలోని విద్యార్థులకు తెలుగు నేర్పడానికి తానా పాఠశాలను నిర్వహిస్తోంది. కళాశాల పేరుతో కర్ణాటక సంగీతం, కూచిపూడి, భరతనాట్యం మొదలైన సాంప్రదాయ నృత్యాలను నేర్పిస్తున్నారు చిన్న పిల్లలకు తెలుగు భాషలో శిక్షణ ఇవ్వడంలో సిలికానాంధ్ర చేస్తున్న ప్రయత్నాల్ని, నిర్వహిస్తున్న పాఠశాలల్ని ప్రత్యేకంగా ప్రస్తావించాలి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎల్‌కేజీ నుంచి పూర్తిగా ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో చదువుతూ పిల్లలు తెలుగు భాషకు దూరమవుతున్న పరిస్థితిలో%-% అమెరికాలో సిలికానాంధ్ర నిర్వహిస్తున్న పాఠశాలలు ఆ పాత్రను నిర్వర్తిస్తున్నాయి. అమెరికాలోని భవిష్యత్తరాలకు చెందిన ఏ తెలుగు యువతరం పూర్తిగా తెలుగు భాషకు దూరం కాకూడదనే సంకల్పంతో సిలికానాంధ్ర ఇలాంటి తెలుగు భాషా పాఠశాలలను నిర్వహిస్తోంది. సాహిత్య సేవలో కూడా అమెరికాలోని ప్రతి తెలుగు సంఘమూ ఏదో ఒక స్థాయిలో తమ పాత్రను నిర్వర్తిస్తూనే ఉన్నది. తానా, ఆటా సంస్థలు ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే తెలుగు నవలల పోటీలు ఇప్పటి దాకా ప్రపంచవ్యాప్తంగా అతి ప్రతిష్ఠాత్మకమైన నవలల పోటీలుగా గుర్తింపు తెచ్చుకున్నాయి. తెలుగు నవలకు అత్యధిక పారితోషికం ప్రకటించి పోటీలు నిర్వహిస్తున్న సంస్థలు కూడా ఇవే. వీరి ప్రయత్నాల ద్వారా ప్రతి ఏడాదీ తెలుగులో అత్యుత్తమ నవలా సాహిత్యం క్రమం తప్పకుండా వెలుగులోకి వస్తున్నదంటే అతిశయోక్తి కాదు. నాటా వంటి అనేక సంస్థలు తమ వార్షికోత్సవాల సందర్భంగా పోటీలు నిర్వహించి

# కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ




కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్క సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో విజయోత్సవాలు చేసుకోవడం సహజమే. విజయోత్సవాలు జరుపుకునే సందర్భంలో తాము ఏం సాధించాం అనేది చెప్పడం మన సంప్రదాయంలో పరిపాటి. అయితే, ఈ సంవత్సర కాలంలో ఏమైనా పొరపాట్లు చేశామా, తప్పుడు నిర్ణయాలు తీసుకున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకునే సత్సంప్రదాయం లేకపోవడం పాలక పార్టీలు బలహీనపడడానికి కారణమవుతుందనడం సత్యదూరం కాదు. ఈ విషయంలో బీఆర్ఎస్ ఓటమే ఒక పెద్ద ఉదాహరణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర నిర్వహించిన ఆ పార్టీ అప్పుడప్పుడు ఆత్మపరిశీలన చేసుకొని ప్రజాభిప్రాయాన్ని అంచనా వేసే పద్ధతి అవలంభించి ఉంటే అంత సులభంగా ఓడిపోయేది కాదు. ఏ పార్టీకైనా ఒక్క విజయం కొంతకాలమే నిలుస్తుంది. పోయిన ఎన్నికలలో చాలా 'హంగులు' ఉన్న భారతీయ జనతా పార్టీ సైతం జాతీయ స్థాయిలో మెజారిటీ సాధించలేకపోయింది. ప్రజలు ఒక పార్టీని ఓడించి, మరో పార్టీని గెలిపించి తమకు మెరుగైన పాలన, తమ సమస్యలకు ఏదో పరిష్కారం రాకపోతుందా అని ఎదురుచూస్తుండే ఆశాజీవులుగా మిగిలిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కొన్ని వాగ్దానాలు చేసింది. గెలిచిన తర్వాత ఆ వాగ్దానాలను అమలు చేయడానికి తలక్రిందులు అవుతోంది! బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల మీద వడ్డీలు కట్టడం, అలాగే అప్పులో కొంతభాగం తీర్చడంలో ఆర్థిక వెసులుబాటు లేకుండా పోయింది. రైతాంగం అప్పులు మాఫీ చేయడానికి ఎంత ఇబ్బందిపడ్డారో చూసాం. ఈ రుణ మాఫీ సైతం రైతులు అందరికీ చేయలేకపోయారు. ఇక కౌలు రైతుల రుణాల సమస్య తీవ్ర సవాలుగానే ఉంది. కాంగ్రెస్ ఏడాది పాలనలో కౌలు రైతులు కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ మధ్యే ఇందిరా పార్కులో జరిగిన పబ్లిక్ హియరింగ్ (%ాబఎశ్రీఅష లో అలా భర్తలను కోల్పోయిన మహిళలు కళ్ళనీళ్ళు పెట్టుకొని తమ దీనగాథను మనసు చలించేలా చెప్పారు. సీనియర్ నాయకులు కోదండరెడ్డి నాయకత్వంలో ఒక కమిషన్ నేర్పాటు చేశారు. ఈ కమిషన్, బాధిత కుటుంబాలవారు ఎదుర్కొంటున్న సమస్యలు విని విశ్లేషించి, సమస్యల పరిష్కారానికి చేపట్టవలసిన చర్యల విషయమై ప్రభుత్వానికి సముచిత సలహాలు ఇస్తుంది. మరి వాటిని ఎలా అమలు చేస్తారో వేచి చూడవలసిందే. రైతుల సమస్యకు అంతిమ పరిష్కార మార్గం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుపరచడమే. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీస ధరను, స్వామినాథన్ సిఫారసు మేరకు నిర్ణయించి, అమలు చేయడమే పరిష్కారం. పారిశ్రామికవేత్తలు తాము ఉత్పత్తి చేసిన వస్తువుకు ధర నిర్ణయించి మార్కెటులో అమ్ముతారు. రైతాంగానికి ఆ వెసులుబాటు లేకపోవడం వ్యవసాయరంగ దుస్థితికి మూలకారణం. రైతుల దురవస్థలను తొలగించాల్సింది ఎవరు? ప్రభుత్వమే కదా. అది దాని విధ్యుక్త ధర్మం. ఆ బాధ్యతను నిర్వహించమనే పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రైతులు రాజీలేని పోరాటం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఈ సమస్యకు సరైన పరిష్కారంతో ప్రజల ముందుకు వస్తుందా అన్నది ఆ పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఈ దేశంలో నయా ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీయే కదా? ఆ నమూనాని ఇప్పటి కేంద్ర ప్రభుత్వం అత్యంత వేగంగా అమలుచేస్తున్నది. ఈ అభివృద్ధి నమూనా సమస్యలు సృష్టిస్తుందే తప్ప పరిష్కారాలను కాదు. ఆ అభివృద్ధి నమూనా అమానవీయమైనదిగా (%=భ్ప్రశ్రీవంం%) ఉద్యోగాలను సృష్టించలేనిదిగా (%జీశీఎశ్రీవంం%) జోసెఫ్ స్టిగ్లిట్జ్ (నోబెల్ ఆర్థిక పురస్కార గ్రహీత) పేర్కొన్నాడు. ఈ అంశం మీద గత రెండు దశాబ్దాలుగా చాలామంది వ్రాస్తూనే ఉన్నారు. తెలంగాణలో లోతైన చర్చ కూడా జరుగుతున్నది. రాజకీయ పార్టీలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమిలోని ఇతర పార్టీలు ప్రత్యామ్నాయ నమూనాని ప్రతిపాదించగలవా అన్నది ఇప్పుడు మన దేశం ముందు ఉన్న చావుబతుకుల సమస్య. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగానే అమలు చేస్తోంది. గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ సరఫరా చేస్తున్నారు, ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించి పరిమితిని పదిలక్షలు చేసారు. అందరికీ నాణ్యమైన వైద్యం ప్రభుత్వ రంగంలో అందేలా చర్యలు తీసుకోవాలి. ఈ చర్యలు తీసుకున్నా తెలంగాణ ప్రభుత్వం తనకు తాను కొన్ని సమస్యలను సృష్టించుకుంటున్నది. పారిశ్రామికీకరణలో భాగంగా అమెరికా వెళ్ళి పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపింది. చాలా ఉత్సాహంగా ముందుకు వచ్చాయి ఫార్మా కంపెనీలు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ





**-టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్**

**నర్సంపేట ఆర్సి, 09 డిసెంబర్ (తరంగాలు):** 60 ఏళ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నేతలతో కలిసి టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ కేక్ కటింగ్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన తల్లి విద్యార్థుల కోసం, నిరుద్యోగ యువత కోసం, పేదల కోసం,యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ఓర్సు అంజలి అశోక్, ములకల వినొద సాంబయ్య, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, చిలుకూరి జ్యోతి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్ ముఖ్య కార్యకర్తలు గాజుల రమేష్, లాక్కార్స్ రమేష్, పంబి వంశీకృష్ణ, చిప్ప నాగ, నాడం నగేష్, తదితరులు పాల్గొన్నారు..

## ఎస్ఎస్ఏ ఉద్యోగులకు టీపీటీఎఫ్ సంఘీభావం

**సమ్మెకు దిగుతున్నందున సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు టీ.పీ.టీ.ఎఫ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు**




**పాలేరు ఆర్సీ,09డిసెంబర్ (తరంగాలు):** కూసుమం కేజీబీవీ,ఎమ్మార్సీ కార్యాలయాలకు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు వెళ్లి ఉద్యమానికి ఎల్లప్పుడు మద్దతు ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు మల్లయ్య మాట్లాడుతూ..సమగ్ర శిక్ష అభియాన్‌లో ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదని, వెట్టి చాకిరి విధానం అమలవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో సుమారుగా 19,360 మంది ఉద్యోగులు పనిచేస్తురన్నారు. ఉద్యోగులు ఏళ్ళ తరబడి పనిచేస్తున్నప్పటికీ, పనికి తగిన వేతనం లభించడం లేదు, ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసును వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, మినిమం ట్కెం స్కేలు వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు నరసింహారావు ,భాస్కర్ ,మండల ప్రధాన కార్యదర్శి భద్రు, మండల బాధ్యులు మదనాచారి,యాకయ్య పాల్గొన్నారు.

# 130 దళిత రైతు కుటుంబాలకు పట్టా పాస్ బుక్కులు పంపిణీ చేయాలి

**-కేవీపీఎస్ డిమాండ్**



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 09 (తరంగాలు)** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం జరిగింది.అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామ ములోని 130 దళిత రైతు కుటుంబాలకు పట్టా పాస్ బుక్కులు పంపిణీ చేయాలి కేవీపీఎస్ డిమాండ్ చేసింది.కే వి పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, దూడపాక రాజేందర్,శాయంపేట మండల కార్యదర్శి మామిడి రమేష్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్రలో ఊరు చివరలో ఉన్న దళితులు ఇంకా వెనుకబాటు గానే జీవిస్తున్నారు దానికి నిదర్శనం శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో ఉన్న దళితులు 624, 669, 699, ప్రభుత్వ సర్వే నంబర్ లలో అప్పటి ప్రభుత్వాలు దళిత గిరిజనులు కు వ్యవసాయ భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములను సాగు కోసం ఇవ్వడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు ఆయకట్ట కింద ఉన్న భూములని సాగు చేసుకుంటున్నా 130 కుటుంబాలకి పట్టా పాస్ బుక్కులు మంజూరు చేయలేని దుర్మార్గమైన వ్యవస్థలో దళితులు జీవిస్తున్నారు ఇది ముమ్మాటికి దళితులపై దళిత ఓట్లు దండుకొని వివక్షత చూపడమే తప్ప ఇంకొకటి కాదు అని ఆయన అన్నారు ఎన్నిసార్లు ఎం ఆర్ ఓ, ఆర్ డి ఓ, అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఇప్పటికీ సర్వే పేరుతో జాప్యం చేయడం వలన వారికి రావలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను బ్యాంకు రుణాలు రాకపోవడం వలన అనేక రకాల ఇబ్బందులు గురి అవుతూ ఆందోళన చెందుతూ ఎన్నో రకాల ఆర్థిక అవసరాలు తీర్చుకోలేక,ఆర్థిక పునాది లేని దళితుల అందరికీ పట్టా పాస్ బుక్కులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేయగా హనుమకొండ జిల్లా జెసి,ఆర్డీవో పర్యవేక్షణలో ప్రభుత్వ గ్రైలేన్స్ రాగానే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గుర్రం సుధాకర్,ఎర్రోళ్ల శంకర్,మామిడి కుమార్,కుమ్మరి మూగయ్య, మామిడి జంపయ్య,కనుకం సురేందర్,మామిడి రాజు,మామిడి సురేష్,కుమ్మరి కుమార్,మామిడి మహేష్,100మంది రైతులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా తోటి మిత్రులు



**చెన్నారావుపేట, 09డిసెంబర్ (తరంగాలు):** చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన పులిశేరు రాజేందర్ అనారోగ్య సమస్యలతో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కలిసి దహన సంస్కారాలకు హాజరై డిజె, ఫ్లెక్సీ లు సమకూర్చి దహన సంస్కారాల నిర్వహణలో పాల్గొన్నారు.సోమవారం స్నేహితులు అందరు కలిసి తమ వంతు సహాయంగా రూ.20 వేల రూపాయలను స్నేహితుని కుటుంబ సభ్యులకు అందజేశారు.భవిష్యత్తులో కూడా రాజేందర్ కుటుంబానికి అండగా ఉంటామని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..



**పాలేరు ఆర్సీ,09డిసెంబర్ (తరంగాలు ):** పాలేరు నియోజకవర్గం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇన్చార్జి. భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,యూపీఏ -1,యూపీఏ - 2 చైర్ పర్సన్ భారత జాతీయ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షురాలు సోనియా రాజీవ్ గాంధీ 78వ జన్మదిన వేడుకలు కూసుమంచి రాజీవ్ చౌక్ లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులతో కలిసి భీమిరెడ్డిరెడ్డి శ్రీనివాస రెడ్డి కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం భీమిరెడ్డిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పేది కాదు .ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చిన సరే పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు పాస్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష శక్తివంతమైన నాయకురాలు సోనియా గాంధీ వలనే సాధ్యమైందని గుర్తుచేశారు. పాలేరును కూడా పొంగులేటి శ్రీనివాస రెడ్డి,సోనియా గాంధీ ఆశీస్సులతో అభివృద్ధి పథంలో నడుపుతున్నారని తెలియజేశారు.

# ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 09 తరంగాలు)** హన్మకొండ,వరంగల్ జిల్లా లా లీగల్ సెల్ చైర్మన్ లా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి, కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.తోట రాజ్ కుమార్, సామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోర్ట్ ముందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కోసి పండ్ల పంపిణి కార్యక్రమం చేశారు.అనంతరం మీడియా తో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి యావత్ తెలంగాణ ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు ఋణ పడి ఉంటాయి. మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుంది పరుగులు తీస్తుంది.ప్రజా పాలన లో తెలంగాణ ప్రాంతం సస్య సామలం కావాలి అని ప్రజల సంక్షేమే మా ప్రజా పాలనా లక్ష్యం అభివృద్ధి ని గుర్తు చేస్తూ సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర సెక్రటరీ తొగరి జగన్మోహనరెడ్డి,టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ -చైర్మన్ నల్ల మహాత్మా,టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్,టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కందుకూరు రాజీనీకాంత్,వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ సముంతుల శ్రీనివాస్, హన్మకొండ లీగల్ సెల్ చైర్మెన్ తోట రాజుకుమార్,భాస్కర్ రేడ్డి,పోశెని రవీందర్,లాడే రమేష్,నీలా శ్రీధర్ రావు,రఫ్ సార్,అయిత ప్రసాద్, రవి,దయాన్ శ్రీనివాస్,సిద్ధం యుగేందర్,మారేడు శ్రీనాథ్, ఇజగిరి సురేష్,సిద్దునాయక్, రాజకుమార్, అశోక్,నిఖిల్, రమేష్,శ్రీనివాస్,పటేల్, ఆశీర్వాదం, సంబాశివరాజు, రమాదేవి, ఉమారాణి, మోహన్ లాలు, తలకొల తలకొల అశోక్,దేవేందర్, నరేందర్, సుజాత,వాణి,వేద, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**-మాజీ సర్పంచులు**

**నర్సంపేట ఆర్సి,09 డిసెంబర్ (తరంగాలు):** పెండింగ్ బిల్లులు చెల్లించాలని శాంతియుతంగా చేపట్టిన కార్యక్రమానికి మాజీ సర్పంచులను వెళ్లకుండా అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేయడాన్ని దుగ్గొండి మండలంలోని మాజీ సర్పంచులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులను గుండాల్లాగా... దొంగల్లాగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధరాత్రి పోలీసులతో అరెస్టు చేయించడం సిగ్గుచేటని అన్నారు.6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి నేడు రైతులకు,మహిళలకు, యువకులకు,విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన ఒక హామీని కూడా నెరవేర్చకుండా ప్రజా ప్రతినిధులను ప్రతిపక్షాలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనమని అన్నారు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సోమవారం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినయ పూర్వకంగ, శాంతి యుతంగ వినతి పత్రం ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల గ్రామాల సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మాజీ సర్పంచ్లకు సర్పంచ్ ల ఫోరం వరంగల్ జిల్లా నాయకులు తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఈ క్రమంలో దుగ్గొండి మండలం తిమ్మంపేట, తొగర్రాయి, ముద్దునూర్ గ్రామాల మాజీ సర్పంచ్ లను మోడెం విద్యాసాగర్,




ఓడేటి తిరుపతి రెడ్డి, రేవూరి సురేందర్ రెడ్డి ల ను ఆదివారం అర్ధరాత్రి పోలీసులు ఇంటి ముందుట ప్రత్యక్షమై పోలీస్ స్టేషన్ కు తరలించారని మండిపడ్డారు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు పై ముఖ్యమంత్రి ని అడ్డకుంటారనే నేపంతో ముందస్తు అరెస్టు చేయడం ఇది హేయమైన,పిరికి పంద చర్యగా భావిస్తున్నామన్నారు. సర్పంచుల ను ముందస్తు అరెస్ట్ చేసి గొంతును నొక్కి పట్టి మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లకుండా పోలీసులు వేవహరించడం మంచిది కాదు అని,మీరు కూడా మాకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ విధంగానే మొండి వైఖరి ప్రభుత్వం చేస్తే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఇప్పటి ప్రభుత్వం గతంలో మేము అధికారంలోకి వస్తే వెంటనే బిల్లు చెల్లిస్తామని మోసపూరితమైన వాగ్దానాలు చేయడం జరిగింది.అలాగే మంత్రి సీతక్క సర్పంచ్ లను గత ప్రభుత్వం మోసం చేస్తోంది మేము అధికారంలోకి వస్తే వెంటనే సర్పంచులు బిల్లులు చెల్లిస్తామని హామీలు ఇచ్చి కనీసం సర్పంచ్ లు పడే బాధలకు స్పందించకపోవడం బాధాకరమని, మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్ ల సమస్యలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిల్లులు క్లియర్ చేయడానికి గత ప్రభుత్వంలో కేసీఆర్ రైతుబంధు అమౌంట్ 7500 కోట్లురూపాయల రైతుల కోసం కేటాయిస్తే అట్టి డబ్బులను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిల్లుల కోసం డైవర్ట్ చేసి చెల్లించడం జరిగింది కానీ రాష్ట్రంలో దాదాపు 12,000 మంది సర్పంచులు రోజుకు ఒకచోట ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఏర్పడుతున్న పట్టింపు లేనట్టు మొసలి కన్నీరు కారుస్తుందన్నారు.దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా సోయి తెచ్చుకొని సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థ ఎలక్షన్ నిర్వహిస్తే బాగుంటుంది. లేకుంటే తగిన గుణపాఠం చెప్తామని సర్పంచుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని డిమాండ్ చేశారు.

# కరుణశ్రీ కి డాక్టరేట్ ప్రధానం చేసిన కేఎల్ యూనివర్సిటీ




**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 09 (తరంగాలు)** వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల బొల్లికుంట ఇంగ్లీష్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న కెడల ఎలియాస్ శంకేసి కరుణ శ్రీ కి విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం రంగసాయిపేట గ్రామానికి చెందిన కెడల ఎలియాస్ శంకేసి కరుణశ్రీ కి ఎంహేన్సింగ్ లెక్సికల్ ఆప్టిట్యూడ్ ఆఫ్ తెలంగాణా సెకండరీ రూరల్ గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్ పేరాగ్రాఫ్ రైటింగ్ త్రూ సెలక్ట్ రీజినల్ స్టోరీస్ అనే అంశంపై కేఎల్ యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ డాక్టర్ సిహెచ్ నీలిమ అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక గ్రంధానికి కరుణశ్రీకి డాక్టరేట్ ప్రధానం చేశారు.కేఎల్ యూనివర్సిటీ కరుణ శ్రీ కి డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల రంగసాయిపేట గ్రామ ప్రజలు, మున్నూరు కాపు రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు, వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థుల ఎంపిక

**ప్రిన్సిపాల్. శ్రీపాల.**





**నర్సంపేట ఆర్సి, 09 డిసెంబర్ (తరంగాలు):** నర్సంపేట పట్టణంలోని ద్వారకపేటల లోని మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గురుకుల ప్రిన్సిపాల్ శ్రీపాల తెలిపారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి చెందిన మరియం, సభిహాలు స్టేట్ లెవల్ ఆడుతున్నట్లు తెలిపారు. ఇటీవల వరంగల్ లో నిర్వహించిన అసోసియేషన్ గేమ్స్ అండర్-19 కబడ్డీ పోటీల్లో పాల్గొని గెలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీపాల మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని విద్యార్థులకు సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయం చెక్కులు పంపిణీ





**సంగారెడ్డి, 09డిసెంబర్ (తరంగాలు):** సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు జోగిపేట పట్టణ అధ్యక్షులు డాకూరి వెంకటేశం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. అదేవిధంగా సోనియాగాంధీ 78 వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అందోల్ మండల పరిధిలో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జోగిపేట పట్టణ అధ్యక్షులు డాకూరి వెంకటేశం మాట్లాడుతూ సంవత్సరంలోనే మా జోగిపేట ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.దామోదర్ రాజనర్సింహ కృషితో అభివృద్ధిలో ముందు తీసుకెళ్తున్నారని ఆయనకు అభినందనలు తెలియజేశారు. మండల అధ్యక్షులు శివరాజ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం ఎల్లవేళలా ప్రజా సేవకే అంకితమై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ దుర్గేష్,హరికృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, మధు, శరత్ బాబు, శీను,నందు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 09 (తరంగాలు)** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు & వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ...60 ఏండ్ల తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మన అమ్మ సోనియమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు 125 ఏళ్ళ చరిత్రగల కాంగ్రెస్ పార్టీకి అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన వారిగా ఆమె చరిత్ర సృష్టించారు.దేశ సమగ్రత గురించి తన ప్రాణాలు విడిచింది ఆమె అత్త, దేశంలో ఉగ్ర వాదులను అరి కట్టే క్రమంలో తన ప్రాణాలు విడిచిన భర్త రాజీవ్ గాంధీ అలాంటి కుటుంబంలోంచి వచ్చిన సోనియా గాంధి. రెండు సార్లు ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చిన కూడా సోనియా గాంధీ ప్రధాన మంత్రిపదవి చేపట్టకుండ తృణప్రాయంగా వదిలి వేసినటువంటి



మహనీయురాలు, యూపీఏ, జాతీయ సలహా సంఘాల అధ్యక్షురాలిగా,జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, సమాచార హక్కు చట్టాల అమలులో సోనియా ముఖ్యపాత్ర పోషించారు ఆమె నాయకత్వంలో,కాంగ్రెస్ పార్టీ 2009లో సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈసందర్భంగాతెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు,సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడెర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు సయ్యద్ విజయశ్రీ రజాలి,మాజీ కార్పొరేటర్ నసీం జహాన్,ఏ. నాగరాజు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి,నల్ల సత్యనారాయణ,నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బొంత సారంగం,గుంటి స్వప్న,నసీర్, డివిజన్ అధ్యక్షులు తక్కలపల్లి మనోహార్,మహమ్మద్ జాఫర్,ఏ. శివాజీ,శ్రీధర్ యాదవ్,వల్లపు రమేష్,బి.శ్రీధర్ యాదవ్,కొండా నాగరాజు,షేక్ అజ్గర్,అన్నేశ్వరపు సురేందర్,ఎబోయిన ప్రభాకర్,తాళ్ళపల్లి మేరీ,మండల సమ్మయ్య,సయ్యద్ అజ్గర్, సంసాని వంశీ,కిశోర్ తదితరలు పాల్గొన్నారు.

# 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడి గా కాళేశ్వరం వంశీనాథ్

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 09 (తరంగాలు)** కాజీపేట 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడి గా కాళేశ్వరం వంశీనాథ్ ఎన్నికల లో ఘన విజయం సాధించినాడు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్, జంగా రాఘవ రెడ్డి ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.కాజీపేట 47 వ డివిజన్ కు చెందిన కాళేశ్వరం వంశీనాథ్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కాజీపేట 47 వ డివిజన్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైనారు.ఈ సందర్భంగా వంశీనాథ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభత్వం వల్ల దేశ రాష్ట్ర ప్రజలకి పార్టీ లో జండా పట్టిన ప్రతి కార్యకర్త లకు గుర్తింపు లభిస్తుంది అని అన్నారు.గత నెల రోజులుగా కొనసాగిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందడం చాలా సంతోషం గా ఉంది అని అన్నారు.గతంలో కూడా వంశీనాథ్ తండ్రి మునినాథ్ కూడా సీనియర్ కాంగ్రెస్ నాయకులు



అని అన్నారు రాజీవ్ గాంధీ హయం నుండి కాంగ్రెస్ నాయకుడిగా పని చేసినారు అలాగే కాంగ్రెస్ అంటే తన తండ్రి కి ఉన్న ఇష్టాన్నే వంశీనాథ్ నీ కూడ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షించేలా చేశాయి అని ఆయన స్ఫూర్తి తోనే కాంగ్రెస్ యూత్ విభాగం లో చురుకైన నాయకుడిగా పని చేస్తున్నాను అని అన్నారు.ఇంతకు ముందు డివిజన్ యూత్ సోషల్ మీడియా ఇన్చార్జిగా కూడా పనిచేసిన అనుభవం కూడా నా ఎన్నికకు తోడైంది అని అన్నారు.ఈ ఎన్నికల్లో నన్ను ప్రోత్సహించిన జంగా రాఘవరెడ్డి కి,47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు,అనుబంధ సంఘాల,సోషల్ మీడియా వారియర్స్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు,మహిళా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు..

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను
# నెరవేర్చిన త్యాగశీలి సోనియమ్మ





-సోనియాగాంధీ పుట్టినరోజు తెలంగాణ ప్రజలకు పండగ రోజు
-పార్టీకి నష్టం జరిగినా ఉక్కుసంకల్పంతో మాట నిలబెట్టుకున్న మాతృమూర్తి
-అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది
-ఇల్లందలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు
-కేక్ కటింగ్ చేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్



**వర్ధన్నపేట ప్రతినిధి,09డిసెంబర్ (తరంగాలు):** 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియమ్మ అని సోనియా గాంధీ పుట్టినరోజు తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ అన్నారు.సోమవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు సంకల్పంతో 60 ఏళ్ల ఆకాంక్షను సోనియాగాంధీ సాకారం చేశారన్నారు.తెలంగాణ బిడ్డలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం పార్టీకి నష్టం జరిగినా..లెక్కచేయకుండా 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియాగాంధీ అని కొనియాడారు.కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మాట ఇస్తే తప్పరని, అందుకు నిదర్శనమే తెలంగాణ ఏర్పాటని అన్నారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. తెలంగాణ ప్రజలెవ్వరూ ప్రతిపక్ష నేతల మాటలు నమ్మవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్క హామీలు నెరవేర్చుకుంటూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కర్ర మాలతి రెడ్డి, ఇల్లంద రాజరాజేశ్వర దేవస్థానం చైర్మన్ బుచ్చిమల్లు,మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లె పాక సమ్మయ్య,అక్బర్,మాజీ సర్పంచ్ మరుపట్ల



సాయి,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, ఇల్లంద గ్రామపట్టి అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి యాదగిరి గౌడ్,ల్యాబర్తి గ్రామపార్టీ అధ్యక్షుడు భాస్కర్, నల్లవెల్లి గ్రామపట్టి అధ్యక్షులు దిలీప్,ఎద్దు రాజు,గుంటి కుమార స్వామి,గడ్డం సమ్మయ్య,వన్నాల సదాశివుడు,అంబేద్కర్, పరశురాములు,దాదాసాహెబ్, రవి, పైడి,మంద భాస్కర్,బొమ్మెర స్వామి, మల్లెపాక సాయిలు, బూడిద శ్రీనివాస్, పోలపల్లి శ్రీనివాస్, సరోజన,ఏరియా, బర్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో ఎంపీ రవిచంద్ర భేటీ

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు త్వరగా చేపట్టాల్సిందిగా వినతి పత్రం అందజేత



**ఢిల్లీ, 09డిసెంబర్ (తరంగాలు ):** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ తదితరులతో కలిసి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో భేటీ అయ్యారు.ఢిల్లీలోని రైల్ భవన్ లో సోమవారం సాయంత్రం వారు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.తమ తెలంగాణలోని రైల్వే ప్రధాన కూడలి ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాల్సిందిగా కోరారు.తమ బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉద్యమ కాలం నుంచి ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం,ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ లు గుర్తు చేశారు.తెలంగాణ ప్రజల ఈ న్యాయమైన డిమాండ్స్ గురించి కేసీఆర్ పలుమార్లు ప్రధాని నరేంద్ర మోడీ,సంబంధిత మంత్రులను కలిసి కోరడం,లేఖలు రాయడం జరిగిందని వివరించారు.కోచ్ ఫ్యాక్టరీ 50ఏండ్ల కల అని,ఇది కలగానే మిగిలిపోకుండా ఈ విషయమై తక్షణమే సుస్పష్టమైన ప్రకటన చేయాల్సిందిగా, కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాల్సిందిగా రవిచంద్ర,వినయ్ భాస్కర్ లు అశ్వినీ వైష్ణవ్ కు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సందర్భాలలో కోచ్ ఫ్యాక్టరీని ఖాజీపేటలో కాకుండా పంజాబ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో ఏర్పాటు చేసి తెలంగాణకు అన్యాయం చేయడాన్ని వారు రైల్వే మంత్రి దృష్టికి తెచ్చారు.ఇప్పుడు అదే మాదిరిగా కాకుండా ఖాజీపేటలో ఏర్పాటు చేసేందుకు వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని నిధులు విడుదల చేయాల్సిందిగా వద్దిరాజు,దాస్యం తదితరులు రైల్వే మంత్రిని కోరారు.ఖాజీపేటలో నెలకొల్పనున్న ఫ్యాక్టరీలో ఏ తరహా కోచ్ లను తయారు చేయనున్నారో..అవి గూడ్స్, ప్యాసింజర్, వందేభారత్,ఏసీ బోగీలలో ఎటువంటివి తయారు చేస్తారో స్పష్టతనివ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలలో 60శాతం స్థానికులకే ఇవ్వాలని, ఖాజీపేటను డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, చిరు వ్యాపారులకు ప్రత్యేక జోన్స్ కేటాయించాలని, ప్రయాణీకుల సౌకర్యార్థం ఆటో స్టాండ్ ను దూరంగా కాకుండా స్టేషన్ కు సమీపాన ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ లు బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్ రావు,ఎన్.రమేష్, శంకర్, అఫ్జల్,దశరథ్, అశోక్, జీ.శ్రీను,వినయ్ తదితరులతో కలిసి అశ్వినీ వైష్ణవ్ ను శాలువాతో సత్కరించారు, వినతిపత్రాన్ని మంత్రి సావధానంగా చదివి సానుకూలంగా స్పందించారు.



## జవహర్లాల్ నెహ్రూ నవోదయ స్కూల్ ను వట్టిపల్లి మండలంలో ఏర్పాటు చేయాలి...


ఎన్టీఆర్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్ నాయక్,ఎన్ పి ఆర్ డి వట్టిపల్లి మండల వైస్ ప్రెసిడెంట్ ఖలీల్ మియా



**సంగారెడ్డి, 09డిసెంబర్ (తరంగాలు ):** సంగారెడ్డి జిల్లాలో నూతనంగా మంజూరైన జవహర్లాల్ నెహ్రూ నవోదయ స్కూల్ వట్టిపల్లి మండలంలో మంజూరు చేయాలని ఎన్టీఆర్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్ నాయక్,ఎన్ పి ఆర్ డి వట్టిపల్లి మండల వైస్ ప్రెసిడెంట్ ఖలీల్ మియా ఎమ్మార్వో శ్రీనివాస్ డిప్యూటీ ఎమ్మార్వో షంబిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు.అన్ని నియోజకవర్గాలకు అందుబాటులో వట్టిపల్లి మండలం ముఖ్యమైనది కావున జహీరాబాద్ నారాయణఖేడ్,రాయికోడ్, రేగోడు,అల్లాదుర్గం, అందోల్ అన్ని మండలంలోని వెనుకబడిన ప్రాంతం వట్టిపల్లి మండలం ఉనందున నూతనంగా మంజూరైన నవోదయ స్కూల్ వట్పల్లి మండలంలోని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్ నాయక్,ఎన్ పి ఆర్ డి వట్టిపల్లి మండల వైస్ ప్రెసిడెంట్ ఖలీల్ మియా, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సలహాదారుడు దన్ సింగ్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడుతున్న పోలీసులు

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం
బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు



**నర్సంపేట ఆర్సి,09 డిసెంబర్ (తరంగాలు):** ఆశాలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా హైదరాబాదులో ధర్నా చేయడానికి వెళ్తుంటే అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ప్రజాస్వామికవాదులు తీవ్రంగా ఖండించాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఆశ వర్కర్లు ఎవరు హైదరాబాద్ ధర్నాకు వెళ్లొద్దని జిల్లా స్థాయి నుండి క్రింది స్థాయి వరకు వైద్యాధికారులు బెదిరింపులకు పాల్పడుతూ వాట్సాప్ లో మెసేజ్ పెట్టడం ఫోన్ల ద్వారా బెదిరించడం సరికాదని, సమస్యల పరిష్కారం కోసం అధికారుల కు ముందస్తు సమాచారం ఇచ్చి వెళుతున్నారని ధర్నాలో పాల్గొన్న వారిని సస్పెండ్ చేస్తామని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.ప్రజా పాలన అని చెప్పిన ప్రభుత్వం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుంటే అరెస్టులకు బెదిరింపులకు పాల్పడటం సరికాదని హెచ్చరించారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కేకు కటింగ్ చేసి, సోనియమ్మకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మదూరి మల్లేశం






**వర్ధన్నపేట ప్రతినిధి, 09డిసెంబర్ (తరంగాలు):** ఐనవోలు మండలం పంతిని గ్రామంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మదూరి మల్లేశం ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు మదూరి మల్లేశం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మదూరి మల్లేశం మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఆదేశాలతో ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్ సూచనల మేరకు తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పద్ధతిలో నేడు నాయి బ్రాహ్మణుల అధ్యక్ష ఎన్నికలు.



**తరంగాలు ప్రతినిధి డిసెంబర్ 09**

వరంగల్ నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుని ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో రంగసాయిపేట,శంభునిపేట,ఖిలా వరంగల్,పరిధి అధ్యక్షులు ముల్కనూర్ నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు నాగవెల్లి శ్రీనివాస్ పాల్గొని సంఘం గురించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి లో మొట్టమొదటిసారిగా జరుగుతున్న బ్యాలెట్ తరహా ఎన్నికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఎన్నికల్లో నాయి బ్రాహ్మణుల కష్టాలను ఎగిరి నాయి బ్రాహ్మణులకు అందవలసిన సంక్షేమ పథకాలు అందించేలా చూస్తూ మరిన్ని సంక్షేమాల కోసం నిబద్ధతతో పోరాడి సాధించే వ్యక్తినే ఎన్నుకొని సంఘ అభివృద్ధికి దోహదపడాలని బీసీ బంద్ పథకంలో నాయి బ్రాహ్మణులకు లబ్ధి జరిగేలా చూడాలని.50 సంవత్సరాలు దాటిన నాయి బ్రాహ్మణులకు పెన్షన్ అందే విధంగా చూడాలని కృషి చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు.ఈసారి జరిగే ఎన్నికల్లో అధ్యక్షుడి పదవి కోసం పోటీ పడుతున్న మేడిపల్లి కరుణాకర్ మామిడాల బాలకృష్ణ కస్తూరి సతీష్ వీరిలో సరైన నాయకుని ఎన్నుకొని సంఘ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ సమావేశంలో మాచర్ల అనిల్ సింగారపు శ్రీధర్,కట్కూరి చంద్రమౌళి,వనపర్తి శ్రీనివాస్, వనపర్తి నవీన్,రాజు,యాకయ్య సురేష్,స్వామి,రాజు,రమేష్, రఘు,నాగేష్,శైలేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ముస్తాక్ నేహాల్..



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**

హన్మకొండ 58 వ డివిజన్ చెందిన మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయినారు. మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ గతంలో డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా,యూత్ కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ అసెంబ్లీ కార్యదర్శిగా పనిచేసారు. ప్రస్తుతం టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి,వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నాకు సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, డివిజన్ అద్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు సోషల్ మీడియా వారియర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**తరంగాలు/సంగెం**



కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకురాలు ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మండలంలోని కాపులకనపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు సదరం చంద్రమౌళి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రత్యేక తెలంగాణ కోసం ఎందరో వీరులు అమరులైనారని తెలుసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షల నెరవేర్చిన మహా నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సదిరం సారంగం, ప్రభాకర్, శ్రీను, భిక్షపతి, రాజు. రమణయ్య, చేరాలు. శ్రీను, రవీందర్, సంపత్ సంజీవ్, సతీష్. రాజు, సుమన్, శరత్, కృష్ణంరాజు, సాయి, మహేందర్, సుధీర్, రాజయ్య, సమ్మయ్య. రవి. కొంరయ్య' కట్టయ్య 'రాజేష్.మాణి, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయం ముందు ఎక్సైజ్ శాఖ వాహనాలతో పాఠకులు, వాహన దారుల ఇబ్బందులు.

**-నిమ్మకు నీరెత్తినట్టు మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ పాలకవర్గం, ఎక్సైజ్ అధికారులు.**

**-తక్షణమే ఆ వాహనాలను మరోచోటకు తరలించకపోతే ఆందోళన ఉదృతం చేస్తాం.**

**-సీపీఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్.**



**తొర్రూరు 09డిసెంబర్ (తరంగాలు ):**

తొర్రూరు గ్రంథాలయం ముందు ఎక్సైజ్ శాఖ అధికారులు వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను నిలపడంతో గ్రంథాలయానికి వచ్చే పుస్తక పఠన ప్రేమికులు వాహనదారులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు ఎక్సైజ్ శాఖకు విన్నవించుకున్న మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ పాలకవర్గం ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం ఎంతవరకు సమంజసమని సీపీఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ విమర్శించారు. బుధవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ కు ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రాలు అందజేసి నెలలు గడుస్తున్నప్పటికీ వాహనాలను మరోచోటకు తరలించకుండా... ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ అధికారులు పాలకవర్గాన్ని.. ఎక్సైజ్ అధికారులను వివరణ అడిగితే ఇదిగో రేపు అదిగో మాపు అంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప వాహనాలను మరోచోటకు తరలించడం లేదని దీనితో గ్రంథాలయానికి వచ్చే పుస్తక పటణ ప్రేమికులతో పాటు అదే దారి పోలీస్ స్టేషన్ కు వెళ్ళే దారి కావడంతో వాహనదారులు పాదచారులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ పాలకవర్గం ప్రత్యేక చొరవ చూపి ఎక్సైజ్ సీజ్ చేసిన బండ్లను మరోచోటకు తరలించాలని లేనియెడల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, నాయకులు మర్క సాంబయ్య, జమ్ముల శ్రీనివాస్, డోనుక దర్గయ్య, బొర స్వామి, బొల్లం మమత, ఎండి అఫ్జల్ బీ, ధరావత్ యాకన్న, తదితరులు ఉన్నారు.

# చరిత్ర గతిని మార్చింది కెసిఆర్





**కూకట్ పల్లి 09డిసెంబర్ (తరంగాలు ):**

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా జరిగే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల మేరకు కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు వివేకానంద నగర్ డివిజన్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లికి పూలమాల వేసి భారీగా తరలి వెళ్లారు. కార్పొరేటర్ మాట్లాడుతూ చరిత్ర గతిని మార్చింది తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దీక్ష అది తెలంగాణ రాష్ట్ర అవతరణకు నాంది పలికిన సఫలదీక్ష ఆత్మగౌరవ జ్యోతి వెలిగిన రోజు,ఆత్మ విశ్వాసం ఆకాశాన్నంటిన రోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును డిమాండ్ చేస్తూ నవంబర్ 29న మహానాయకుడు కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్ష యావత్ దేశాన్ని కుదిపేసింది పదకొండు రోజుల దీక్ష ప్రచండ . శక్తిలా మారి ఢిల్లీ పీఠాన్ని గడగడ వణికించిందనీ కేంద్రం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని ప్రకటించేలా చేసింది తెలంగాణ రాష్ట్ర అవతరణకు పునాది వేసిన డిసెంబర్ 9ని విజయ్ దివస్ గా జరుపుకుందాం కేసీఆర్ మహొన్నత దీక్షా బలాన్ని అమరుల త్యాగ ఫలాన్ని సగర్వంగా స్మరించుకుందాం అని అన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

**టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి, 09(తరంగాలు ):**

తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ఖ్యాతికి, సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ ప్రతి ఇంట్లో ఆడబిడ్డలకు ప్రతీక గా నిలుస్తుందని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ కొనియాడారు.తెలంగాణ ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, పోరాటం, సమైక రూపం, తల్లి ఆశీర్వాదం అన్ని కలగలిపిన నిండైన రూపమే తెలంగాణ తల్లి రూపమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి కృషితో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ తల్లి విగ్రహా ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రజల పక్షాన కృతజ్ఞతలు మరియు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్



**నారాయణఖేడ్,09డిసెంబర్ (తరంగాలు ):**

కరస్ గుత్తి రోడ్డు నుండి ఖేడ్ మున్సిపాలిటీలోని కృష్ణ మందిర్,రామ్ మందిర్ మరియు కాలనీల భూముల గుండా కంగ్టి రోడ్డు వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఇటీవల ఫార్మేషన్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు అన్నారు.కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది అన్నారు.రోడ్డు ఏర్పాటు వల్ల వ్యవసాయ భూముల వద్దకు రైతులు వెళ్ళడానికి,పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారణకు ఫార్మేషన్ రోడ్డు ఉపయోగపడుతుంది అన్నారు.ఆయనతో పాటు మాజీ ఎంపిటిసి పండరెడ్డి,కాలనీవాసులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం





**-సమాచార హక్కు చట్టం సాధన కమిటీ**

రంగారెడ్డి, 09డిసెంబర్ (తరంగాలు): సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధమని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్,రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి అన్నారు.సోమవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ముచ్చర్ల మల్లేష్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్,రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని,ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు.ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ముచ్చర్ల మల్లేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్,రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి ప్రత్యేక గ్రామసభల ఏకగ్రీవ ఆమోదం





కేసముద్రం, డిసెంబర్ 09,(తరంగాలు) కేసముద్రం మున్సిపాలిటీగా కావడానికి గ్రామసభలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి ప్రత్యేక గ్రామసభల ఆమోదాలతో ఏకగ్రీవంగా తీర్మానాలు జరిగాయి కేసముద్రం మున్సిపాలిటీ కావడానికి కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్,అమీనాపురం,సబ్ స్టేషన్ తండ,ధనసరి గ్రామాల గ్రామసభలు ఏకగ్రీవంగా ఆమోదాలు తెలిపాయి ఈ గ్రామ సభలలో ప్రజల నుండి ఏకగ్రీవ ఆమోదాల లభించడంతో కేసముద్రం మున్సిపాలిటీకి వడివడిగా అడుగులు పడుతున్నాయి ఈ గ్రామ సభలలో వివిధ పార్టీల నుండి వివిధ ప్రజా





సంఘాల నుండి మరియు ప్రజల నుండి మద్దతు లభించింది ఈ సందర్భంగా అధికారులు మున్సిపాలిటీ ద్వారా జరిగే అభివృద్ధి పనుల గురించి వివరించి మరియు ప్రజల నుండి వచ్చిన సందేహాలను నివృత్తి చేస్తూ గ్రామ సభలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ కనకదుర్గ ఎంపీడీవో క్రాంతి ఎం పి ఓ హరిప్రసాద్ మరియు ప్రత్యేక అధికారులు,ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు,వివిధ సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు సాధించుకోలేని వారు బానిసతో సమానం

**-నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్**

కేసముద్రం,డిసెంబర్ 9, ( తరంగాలు) హక్కులు సాధించుకోలేని మనిషి బానిసతో సమానంచట్టానికి లోబడి హక్కులను సాధించుకోవాలినేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ భారత రాజ్యాంగం దేశంలో నివసిస్తున్న అన్ని వర్గాల ప్రజలకు కుల.మత.లింగ.వర్ణ. భేదాలు లేకుండా అన్ని వర్గాల పౌరులకు సమాన హక్కులు కల్పించిందని పౌర హక్కులను చట్టానికి లోబడి సాధించుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సామాన్య పౌరులు వారి మనుగడను కాపాడుకోవడానికి ఎలాంటి వివక్ష లేకుండా భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల



సాధన కోసం ప్రతి ఒక్కరు చైతన్యవంతం కావాలని అన్నారు అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 10 రోజున అంతర్జాతీయ మానవ హక్కుల దినంగా జరుపుకోవడానికి ఐక్యరాజ్యసమితి 1948 లో విశ్వమానవ హక్కుల ప్రకటన చేయడం జరిగిందని అన్నారు. ఎక్కడైతే మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం కోసం న్యాయస్థానాలు మరియు మానవ హక్కుల కమిషన్ లు ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 18 వరకు పౌరుల సమానత్వానికి సంబంధించినదని ఆర్టికల్ 19 నుండి 22 వరకు స్వాతంత్రపు హక్కును సూచిస్తుందని .ఆర్టికల్ 23 నుండి 24 వరకు పీడనాన్ని నిరోధించే హక్కును కల్పించిందని. ఆర్టికల్ 25 నుండి 28 వరకు మత స్వాతంత్రపు హక్కును కల్పిస్తుందని. ఆర్టికల్ 21 ఏ ప్రతి ఒక్కరూ చదువుకునే విద్య హక్కును కల్పించిందని ప్రతి ఒక్క పౌరులు చట్టానికి లోబడి వారికి భారత రాజ్యాంగం కల్పించినటువంటి ప్రాథమిక హక్కులను చట్టానికి లోబడి సాధించుకోవాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలి అని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



పినపాక, ఆర్ సి /తరంగాలు పినపాక మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన జానంపేట గ్రామానికి చెందిన సింహాద్రి మనోజ్ సోమవారం నాడు మండల తహశీల్దార్ అద్దంకి నరేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ను శాలువాతో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సింహాద్రి మనోజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, పార్టీ నాయకులు చిట్టిమళ్ళ సతీష్, పూనెం.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ స్వచ్ఛంద సంస్థ సేవలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట.

**-ఆధార్ స్వచ్ఛంద సంస్థ సేవలు మరువలేనివి ఎంఈఓ గడ్డం మంజుల**

**-విద్య నీడ లాంటిది దాన్ని మననుండి ఎవ్వరు వేరు చెయ్యలేరు సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజేందర్**





పినపాక ఆర్ సి /తరంగాలు మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామమైన అశ్వాపురంపాడు గ్రామంలో ఆధార్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో నిర్మించిన ప్రైమరీ పాఠశాల ను సోమవారం ఎంఈఓ గడ్డం మంజుల,ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు, కరకగూడెం ఎస్ఐ రాజేందర్ ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చెసి ప్రారంబించారు. అనంతరం విద్యార్థులకు కాటన్ బ్యాగ్స్,పలకలు,నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్ తదితర వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో రామన్ శక్తి పౌండేషన్ ప్రతినిధులు హేమలత, దినేష్ ,ఆధార్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు బట్టా.బిక్షపతి వాలెంటిర్స్ కుంజ రాము, పొడియం.సునీత, ఈసం రాజబాబు, పోలీస్ సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పతనమైన టమోటా ధర?




హైదరాబాద్,డిసెంబర్ 09 తరంగాలు టమోటా ధర భారీగా పతనం అయ్యింది.. దీంతో.. రైతుల్లో ఆందోళన మొదలైంది.. బహిరంగ మార్కెట్ ప్రస్తుతం కిలో 20 నుంచి 30 రూపాయల వరకు పలుకుతుండగా.. ఒకేసారి భారీగా పతనమైంది.. టమోటా మార్కెట్‌కు పెట్టింది పేరైన కర్నూలు జిల్లాలోని పత్తికొండ టమోటా మార్కెట్‌లో ఈ రోజు కిలో టమోటా ధర ఒక్క రూపాయికి పడిపోయింది.. దీంతో, పెట్టుబడు, కిరాయిలు.. ఇలా ఏవీ దక్కకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.. కూలీలు, రవాణా ఖర్చులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అయితే, హైదరాబాద్ మార్కెట్‌లో డిమాండ్ లేకపోవడంతోనే టమోటా ధర తగ్గిందంటు న్నారు వ్యాపారులు.. కానీ, మద్దతు ధర లేదని రైతుల ఆవేదన చెందున్నారు.. నిన్నటి దాకా బయటి మార్కెట్ లో కిలో టమోటా రూ.30 వరకు పలికింది.. కానీ, ఉన్నట్టుండి రూపా యికి పతనం కావడంతో.. ఎంతో కష్టపడి టమోటా పండించి.. మార్కెట్‌కి చేర్చితే.. కనీసం కూలీ డబ్బులు కూడా రావడం లేదు.. టమోటాను మార్కెట్‌కి తరలించే రవాణా ఖర్చులు కూడా రావడం లేదంటూ రైతులు కన్నీరు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# పేకాట స్థావరాలపై పోలీస్ దాడులు

## ఎస్సై సురేష్

**నర్సింహులపేట, డిసెంబర్ 9 తరంగాలు**
నర్సింహులపేట మండల కేంద్రం శివారులో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించిన పోలీసులు పోలీసుల అదుపులోకి నలుగురు వ్యక్తులు మరో ఐదుగురు పరారి , మూడు బైకులు 5870 రూపాయల నగదు స్వాధీనం కేసు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పొదుపు శిక్షణ తరగతులు




**కేసముద్రం,డిసెంబర్ 09,(తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రంలో సోమవారం ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రగతి సేవాసమితి గ్రామ కోఆర్డినేటర్లలగా నియమితులైన వారికి పొదుపు శిక్షణ తరగతులు మండల కోఆర్డినేటర్ వల్లందస్ రవి, టౌన్ కోఆర్డినేటర్ సోమారపు శ్రీరాములు నిర్వహించారు. ఇట్టి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలకు తొర్రూరు క్లస్టర్ మేనేజర్ చెదుపాక వెంకన్న, ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో ఉన్న వృద్ధులు, రైతులు, వివిధ సంఘాల వాళ్లతో పొదుపు చేపిచ్చే విధంగా శిక్షణ తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ లింగ బేధం లేకుండా ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పొదుపు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్, కేసముద్రం టౌన్, అమీనాపురం, సంతోష్ నగర్ కాలనీ, తిమ్మంపేట గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# కేసముద్రం విలేజ్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.



**కేసముద్రం, డిసెంబర్ 9,( తరంగాలు)**
సోమవారం కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్ లో కాంగ్రెస్ పార్టీ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల ఆకాంక్షను, ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కోరికను,తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్,మండల పార్టీ ఓబీసీ అధ్యక్షులు చిట్ల సంపత్,బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న, మండల పార్టీ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్,యూత్ ఉపాధ్యక్షులు బోళ్ల అశోక్,పెండెల లక్ష్మణ్, బోళ్ళ కట్టయ్య, పెదబోయిన ఎల్లయ్య, బండి సత్యం,పందుల సారయ్య,కీర్తి సారయ్య,ఉట్కూరి రాజు,ఎస్కే అమీర్, ఎన్ను ఎల్లయ్య, యాకూబి,హైమ,మైబూబి,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోనియా,రాహుల్ గాంధీలకు పాలాభిషేకం

## -వరికి 500 రూపాయలు బోనస్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేసిన రైతులు..



**పాలేరు ఆర్సీ,09డిసెంబర్ (తరంగాలు):**
ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అదితిగా హాజరై కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణి చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రైతులకు కనీస గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు ఇవ్వడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తు కూసుమంచి మండల కిసాన్ సెల్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ,సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు , చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా పంబ ఆరట్టు




-స్వామియే శరణం అయ్యప్పా..శరణం శరణం అయ్యప్పా..అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగిన నర్సంపేట
-గత 21 ఏండ్లుగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ
-అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామీకి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేసిన భక్తులు, ప్రజలు, స్వాములు
-మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన
-నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి




**నర్సంపేట ఆర్సి,09 డిసెంబర్ (తరంగాలు):**
స్వామియే శరణం అయ్యప్పా..శరణం శరణం అయ్యప్పా..స్వామి శరణం అయ్యప్పా అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో నర్సంపేట మార్మోగింది.నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారికి కన్నుల పండువగా పంబా ఆరట్టు మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.గత 21 ఏండ్లుగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరుగుతున్న మహోత్సవానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామీకి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు.పంబా ఆరట్టు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి పంభాఆరట్" మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రధాన అర్చకులు గురుస్వామి బ్రహ్మ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో పెద్ది సుదర్శన్ రెడ్డి అభిషేక పూజా కార్యక్రమాన్ని నిర్వర్తించారు. మాదన్నపేట చెరువు వద్దకు వేలాదిగా భక్తులు, స్వాములు, ప్రజలు హాజరై మాదన్నపేట కట్టపై నిర్వహించిన అయ్యప్ప స్వామి వారి జల క్రీడలు (అభిషేక పూజ)ను తిలకించారు.అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.పంబా ఆరట్టు మహోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ పూజాభిషేకాన్ని నర్సంపేట ప్రాంత ప్రజల శ్రేయస్సు కొరకు ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నట్లు మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ మహోత్సవంలో జెడ్పి మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న చైర్మన్,మున్సిపల్ వైస్ చైర్మన్, మాజి ఎంపిపిలు, మాజి జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజి సర్పంచ్ లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి

-స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ
-టాలెంట్ టెస్ట్ లో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులు శ్రీజ, సాత్విక్...



**చెన్నారావుపేట, 09డిసెంబర్(తరంగాలు):**
విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకొని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ అన్నారు.సోమవారం తెలంగాణ బయలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో చెన్నారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటిల్లో ప్రథమ,ద్వితీయ రెండు స్థానాలు ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధించారని చెన్నారావుపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ, బయలాజికల్ సైన్స్ ఫోరం సమన్వయకర్తలు చిప్ప పరమేశ్వర్ ,కిషోర్ తెలిపారు.ఉప్పరపల్లి పదవతరగతి విద్యార్థి కల్లెపు శ్రీజ ప్రథమ స్థానాన్ని, కల్లెపు సాత్విక్ ద్వితీయ స్థానాన్ని పొందారని వీరు ఈనెల 18వ తేదీన జిల్లా స్థాయిలో వరంగల్ లో నిర్వహించే టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం పాపమ్మ మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ యుగంలో శాస్త్ర విజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతుందని, పాఠశాల స్థాయిలోనే సైన్స్ పై అనురక్తిని పెంచుకొని వివిధ రకాల పోటీ పరీక్షలలో పాల్గొనాలని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు.గైడ్ టీచర్లుగా వ్యవహరించిన ఉప్పరపల్లి బయాలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు రాగిశశిధర్ ,గజవెల్లి సుందర్లను అభినందించారు.బయలాజికల్ ఫోరం టాలెంట్ టెస్ట్ ను సమన్వయకర్తలు చిప్ప పరమేశ్వర్, కిషోర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయాలజీ




ఉపాధ్యాయులు రవి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

-వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు



**నల్లబెల్లి,09 డిసెంబర్ (తరంగాలు):**
అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు అన్నారు.సోమవారం చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న వికలాంగులను ముందస్తుగా నల్లబెల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అడ్డరాజు మాట్లాడుతూ చేయూత పింఛన్లు పెంచాలని గత 6నెలల నుండి ఉద్యమాలు చేస్తున్న సందర్భంగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన వికలాంగులను పోలీసులు అరెస్టు చేయడం బాధాకర ఉన్నారు.పింఛన్లు పెంచుతామని హామి ఇచ్చి ఏడాది గడుస్తున్న నేటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకటన చేయాలని ఇంద్ర పార్క్ నుంచి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరే క్రమములోనే పోలీసులతో అరెస్టులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.కొత్త ప్రభుత్వం వికలాంగుల దినోత్సవములో వరాల జల్లు కురిపిస్తారనుకుంటే ఎటువంటి సంక్షేమ నూతన పథకాలు ప్రకటించకపోవడం యావత్ తెలంగాణ వికలాంగులు నిరాశకు గురయ్యారన్నారు. నిరుత్సాహానికి గురి కాకుండా ఉద్యమాన్ని మరింత ఉద్రుతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో మండల ఉపాధ్యక్షులు ఈదునూరి విజయ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు చింత కుమార్ స్వామి,జిల్లా నాయకులు మంద రవి తదితరులు ఉన్నారు.



## స్వల్పంగా తగ్గిన బంగారం.. వెండి ధర పైపైకి..!



బంగారం ధరలు సోమవారం స్వల్పంగా తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.190 తగ్గి, రూ.78,960లకు చేరుకున్నది. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.79,150 వద్ద స్థిర పడింది. సోమవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.190 తగ్గి రూ.78,560 పలికింది. శుక్రవారం ఆభరణాల తయారీలో వినియోగించే 22 క్యారట్స్ బంగారం తులం ధర రూ.78,750 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర రూ.410 వృద్ధి చెంది రూ.77,029 లకు చేరింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.738 వృద్ధితో 93,186 పలికింది.మరోవైపు, సోమవారం కిలో వెండి ధర రూ.350 పుంజుకుని రూ.93,850లకు పుంజుకుంది. శుక్రవారం కిలో వెండి ధర రూ.93,500 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ లో బంగారం ఔన్స్ ధర 14.10 డాలర్లు వృద్ధి చెంది 2,673 డాలర్లకు చేరుకుంది. ఔన్స్ వెండి ధర 1.89 శాతం పెరిగి 32.19 డాలర్లకు చేరుకున్నది.

## ఎయిర్ ఇండియాలోకి మరిన్ని విమానాలు..
## కొత్తగా వంద ఎయిర్‌బస్ విమానాలకు ఆర్డర్..!


ఎయిర్ ఇండియా కొత్తగా వంద ఎయిర్‌బస్ విమానాలను కొనుగోలు చేయబోతున్నది. ఈ మేరకు ఫ్రెంచ్ విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్‌కు ఆర్డర్ ఇచ్చింది. ఇందులో పది A 350, 90 నారోబాడీ A 320తో పాటు ఫ్యామిలీ ఎయిర్‌క్రాఫ్ట్ A 321 నియో ఉన్నాయి. ఎయిర్ ఇండియా ఇచ్చిన ఆర్డర్ గతేడాది ఎయిర్‌బస్, బోయింగ్‌కు ఇచ్చిన ఆర్డర్‌కు భిన్నంగా ఉన్నది. తాజా ఆర్డర్‌తో ఎయిర్‌బస్‌కు ఎయిర్ ఇండియా ఇచ్చిన విమానాల ఆర్డర్ సంఖ్య 350కి పెరిగింది. గతేడాది దేశీయ విమానయాన కంపెనీ ఎయిర్‌బస్‌కు 250 విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. ఇందులో 40 A 350 విమానాలు, 210 %ూ%320 విమానాల కోసం ఆర్డర్ ఇచ్చిన విషయం తెలిసిందే.ప్రస్తుత నిర్వహణ అవసరాల కోసం ఎయిర్‌బస్ ఫ్లైట్ అవర్ సర్వీసెస్ కాంపోనెంట్ (FHS-C)ని ఎంచుకున్నట్లు ప్రకటించింది. టాటా సన్స్, ఎయిర్ ఇండియా చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్



మాట్లాడుతూ.. భారతదేశ ప్రయాణికుల సంఖ్య ప్రపంచంలోని ఇతర దేశాల కంటే వేగంగా పెరుగుతోందన్నారు. కొత్తగా ఆర్డర్ ఇచ్చిన వంద ఎయిర్‌బస్ విమానాలు.. ఎయిర్‌లైన్స్‌ను వృద్ధి పథంలో తీసుకెళ్లడంతో పాటు.. భారతదేశాన్ని అనుసంధానించే ఎయిర్ ఇండియాను ప్రపంచ స్థాయి విమానయాన సంస్థగా మార్చే మా మిషన్‌కు దోహదం చేస్తాయన్నారు. ఎయిర్ బస్ సీఈవో గ్విలౌమె ఫౌరీ మాట్లాడుతూ ఇటీవల భారత విమానయాన రంగం విపరీతమైన వృద్ధిని వ్యక్తిగతంగా చూశానన్నారు. ఎయిర్‌బస్‌పై ఎయిర్ ఇండియా నమ్మకాన్ని చూసి సంతోషిస్తున్నాన్నారు. తాజా ఆర్డర్ తర్వాత ఎయిర్‌బస్ మొత్తం 344 కొత్త విమానాలను ఎయిర్ ఇండియాకు డెలివరీ చేయాల్సి ఉన్నది. ఇప్పటివరకు ఆరు A 350 విమానాలు డెలివరీ చేసింది. ఎయిర్ ఇండియా 2023లో బోయింగ్ నుంచి 220 వైడ్‌బాడీ, నారోబాడీ విమానాలను ఆర్డర్ చేసింది. అందులో 185 విమానాలు ఇంకా డెలివరీ చేయాల్సి ఉంది. రోల్స్ రాయిస్ ట్రెంట్ ఎక్స్‌డబ్ల్యుబి ఇంజిన్‌తో నడిచే ఎయిర్‌బస్ ఎ350ని నడుపుతున్న తొలి భారతీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియానే. అసాధారణమైన ఇంధన సామర్థ్యం, ప్రయాణీకుల సౌలభ్యం, సుదూరం ప్రయాణించే సామర్థ్యం ఉన్నది.

## ఐఫోన్ లవర్స్‌కు గుడ్‌న్యూస్..
## త్వరలోనే ఆపిల్ నుంచి మడతబెట్టేఫోన్ వచ్చేస్తోంది..!

మార్కెట్‌లో ఆపిల్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నది. ముఖ్యంగా ఐఫోన్లకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో మొబైల్ కంపెనీలు ఫోల్డబుల్ ఫోన్లపై దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటి వరకు శామ్‌సంగ్, వన్‌ప్లస్ తదితర కంపెనీలు ఫోల్డబుల్ మొబైల్స్‌ని పరిచయం చేశాయి. ఆపిల్ మాత్రం ఫోల్డబుల్‌పై దృష్టి మాత్రం సారించలేదు. ప్రస్తుతం కంపెనీ ఫోల్డబుల్ మోడల్‌పై దృష్టి సారించినట్లు సమాచారం. అయితే, కంపెనీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఆపిల్ తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌ని 2026 నాటికి లాంచ్ చేయనున్నదని ఓ నివేదిక తెలిపింది. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ గత



కొద్దిరోజులుగా స్థిరమైన వృద్ధిని సాధించింది. ఈ రంగంలో శాంసంగ్, హువావే, మోటరోలా తదితర ప్రధాన కంపెనీలు ముందున్నాయి. శామ్‌సంగ్ జెడ్–సిరీస్‌తో మార్కెట్‌లో ముందంజలో ఉన్నది. ప్రతి కొత్త వెర్షన్‌తో డిజైన్‌తో పాటు క్వాలిటీని సైతం మెరుగుపరుస్తూ వస్తున్నది.

## భారత్‌కు టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం

### పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయిన టీమిండియా

బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ ఓవల్ వేదికగా జరిగిన రెండో టెస్టులో భారత జట్టు ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. టీమిండియాను ఆతిథ్య ఆస్ట్రేలియా ఏకంగా పది వికెట్ల తేడాతో ఓడించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1–1తో సమం చేసింది. ఇక ఈ ఓటమితో ఐసీసీ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి వెళ్లేందుకు భారత జట్టు సమీకరణాలు మరింత సంక్లిష్టంగా మారాయి. ప్రస్తుతం భారత్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. ఆసీస్ మూడో స్థానం నుంచి మొదటి స్థానానికి ఎగబాకింది. కాగా, ఈ బీజీటీ సిరీస్‌లోని మిగతా మూడు మ్యాచుల్లో ఒక్క మ్యాచ్ ఓడినా టీమిండియా ఫైనల్ బెర్త్‌కి దారి దాదాపు మూసుకుపోయినట్లే. సో.. భారత్ ఫైనల్ ఆశలు



సజీవంగా ఉండాలంటే ఓటమి లేకుండా ఈ సిరీస్‌ను ముగించాల్సి ఉంటుంది. ఇక ఈ మూడు మ్యాచుల్లో టీమిండియా విజయం సాధిస్తే.. ఇతర జట్ల సమీకరణాలపై ఆధారపడకుండా నేరుగా ఫైనల్‌కి దూసుకెళ్తుంది. ఒకవేళ రెండు మ్యాచులు గెలిచి, ఒకటి డ్రా అయినా కూడా భారత్ ఫైనల్‌కి వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. కానీ, ప్రస్తుతం దక్షిణాఫ్రికా, శ్రీలంక మధ్య జరుగుతున్న రెండో టెస్టు ఫలితంపై ఇది ఆధారపడి ఉంటుంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంకను సౌతాఫ్రికా ఓడించాల్సి ఉంటుంది. ఒకవేళ భారత్ బీజీటీలో ఒక్క మ్యాచ్ ఓడినా.. ఫైనల్ బెర్త్ కోసం దక్షిణాఫ్రికా వర్సెస్ శ్రీలంక, ఆస్ట్రేలియా వర్సెస్ శ్రీలంక సిరీస్‌ల సమీకరణాలపై ఆధారపడాల్సి ఉంటుంది. అందుకే పింక్‌బాల్ టెస్టులో ఓటమి తర్వాత మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ భారత ఆటగాళ్లను ఉద్దేశించి కీలక సూచనలు చేశాడు. ఆటగాళ్లు హోటల్ రూమ్స్‌లో సమయం వృధా చేయకుండా ఈ రెండు రోజులను (మూడు రోజుల్లోనే రెండో టెస్టు ముగిసిన విషయాన్ని ప్రస్తావిస్తూ..) ప్రాక్టీస్ కోసం వినియోగించుకోవాలని కోరాడు. అప్పుడే మూడో టెస్టులో భారత జట్టు పుంజుకోగలదని లిటిల్ మాస్టర్ అభిప్రాయపడ్డాడు. కాగా, మూడో టెస్టు ఈ నెల 14 నుంచి ప్రారంభం కానుంది.

## హైదరాబాదీ బౌలర్‌కు షాక్ ఇచ్చిన ఐసీసీ..
## మ్యాచ్ ఫీజులో 20శాతం కోత.. హెడ్‌కు మందలింపు..

టీమిండియా బౌలర్ మహ్మద్ సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి షాక్ ఇచ్చింది. కీలక చర్యలు తీసుకున్నది. అడిలైడ్ వేదికగా జరిగిన టెస్టులో మైదానంలోనే ఆసిస్ బ్యాటర్‌తో గొడవ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఐసీసీ సిరాజ్‌కు జరిమానా విధించగా.. హెడ్‌ను మందలించింది. సిరాజ్‌కు మ్యాచ్ ఫీజులో 20శాతం కోత విధించింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు సిరాజ్, ట్రావిస్ హెడ్ ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను చేర్చింది. అడిలైడ్ టెస్ట్‌లో ట్రావిస్ హెడ్ అవుట్ అయ్యాక సిరాజ్ దూకుడుగా వ్యవహరించాడని.. ఇద్దరి మధ్య కొద్ది సెకన్ల పాటు వాగ్వాదం జరిగింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని సెక్షన్ 2.5ని ఉల్లంఘించినందుకు సిరాజ్‌కు మ్యాచ్ ఫీజులో 20శాతం కోత విధించినట్లు



ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. సెక్షన్ 2.13 ఉల్లంఘినందుకు ట్రావిస్ హెడ్‌ను మందలించింది. అయితే, బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా రెండో టెస్ట్ మ్యాచ్ జరిగింది. 310 పరుగుల స్కోరు వద్ద సిరాజ్ వేసిన యార్క్‌కు ట్రావిస్ హెడ్ బౌల్డ్ అయ్యాడు. 141 బంతుల్లో 140 పరుగులు చేసిన హెడ్‌ను బౌల్డ్ చేశాక సిరాజ్ దూకుడుగా వ్యవహరించారు. అయితే, హెడ్ సైతం పెవిలియన్‌కి వెళ్లే సమయంలో సిరాజ్‌ను ఏదో అన్నాడు. దానికి సిరాజ్ స్పందిస్తూ మొదట ఇక్కడి నుంచి వెళ్లు అన్నట్లుగా చెప్పడంతో వాతావరణం వేడెక్కింది. అయితే, తాను బాగా బౌలింగ్ చేశావని సిరాజ్‌ను మెచ్చుకున్నానని.. దాన్ని తప్పుగా అర్థం చేసుకున్నాడని హెడ్ మ్యాచ్ అనంతరం తెలిపాడు. అయితే, దాన్ని సిరాజ్ ఖండించారు. హెడ్ చెప్పివనన్నీ అబద్ధాలేనని కొట్టిపడేశాడు. ఈ గొడవపై ఇద్దరు కెప్టెన్లు సైతం స్పందించేందుకు ఇష్టపడలేదు. గొడవ గురించి హెడ్ చూసుకుంటాడని.. అతను పిల్లాడు కాదని ఆసిస్ కెప్టెన్ కమిన్స్ పేర్కొనగా.. దూకుడుగా ఉండడం తప్పులేదని.. సిరాజ్‌కు మద్దతు ఇస్తున్నట్లు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పష్టం చేశాడు.

## స్పోర్ట్స్

## డబ్ల్యూటీసీ టేబుల్లో టాప్‌లోకి సౌతాఫ్రికా

### శ్రీలంకను క్లీన్‌స్వీప్ చేసిన సౌతాఫ్రికా




వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల టేబుల్లో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. శ్రీలంకను రెండు టెస్టుల సిరీస్ లో 2–0తో చిత్తు చేసిన సౌతాఫ్రికా ఒకేసారి టాప్ లోకి దూసుకెళ్లింది. ఇప్పటి వరకూ ఆ స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాను వెనక్కి నెట్టింది. ఈ సిరీస్ విజయంతో సౌతాఫ్రికా మరొక్క టెస్టులో గెలిస్తే చాలు డబ్ల్యూటీసీ ఫైనల్ చేరుతుంది. ఆస్ట్రేలియా చేతుల్లో టీమిండియా రెండో టెస్టులో ఓటమి.. ఇటు శ్రీలంకపై సౌతాఫ్రికా క్లీన్ స్వీప్ తో డబ్ల్యూటీసీ పాయింట్ల టేబుల్ మారిపోయింది. తొలి స్థానంలోకి వెళ్లిన సౌతాఫ్రికా.. ఇప్పుడు పాకిస్థాన్ తో జరగబోయే రెండు టెస్టుల్లో ఒకదాంట్లో గెలిచినా ఫైనల్ వెళ్తుంది. డిసెంబర్ 26 నుంచి సౌతాఫ్రికా, పాకిస్థాన్ రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. సఫారీలు ఫస్ట్ ప్లేస్ లోకి వెళ్లడంతో ఆస్ట్రేలియా రెండు, టీమిండియా మూడో స్థానంలోకి పడిపోయాయి. ఈ సిరీస్ ఓటమితో శ్రీలంక మాత్రం ఫైనల్ రేసు నుంచి దాదాపు తప్పుకున్నట్లయింది. సౌతాఫ్రికా ఈ డబ్ల్యూటీసీ సైకిల్లో 10 టెస్టులు ఆడి ఆరు గెలిచి, మూడు ఓడిపోయింది. ఒకటి డ్రా అయింది. 76 పాయింట్లు, 63.33 పర్సెంటేజ్ తో టాప్ లో ఉంది. ఇక ఆస్ట్రేలియా టీమ్ 14 మ్యాచ్ లు ఆడి 9 గెలిచింది. మరో నాలిగింట్లో ఓడగా.. ఒకటి డ్రా అయింది. 102 పాయింట్లు, 60.71 పర్సెంటేజ్ తో రెండో స్థానంలో ఉంది. టీమిండియా విషయానికి వస్తే 16 టెస్టుల్లో 9 గెలిచి, ఆరు ఓడింది. ఒకటి డ్రా అయింది. 110 పాయింట్లు, 57.29 పర్సెంటేజ్ తో మూడో స్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో శ్రీలంక, ఇంగ్లండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ ఉన్నాయి.



# నా ఫిట్‌నెస్‌కు కారణం అదే...!

'గడిచిన జీవితం అంతా చదువు, ఆటలతోనే సరిపోయింది. నిజానికి నా లైఫ్‌లో సరదాలు తక్కువే. చిన్నప్పట్నుంచీ క్రమశిక్షణతోనే పెరిగాను. నాన్న సోల్జర్ కావడంతో ఇల్లాంతా ఆర్మీ వాతావరణమే ఉండేది.' అంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి ఆమె మాట్లాడింది. 'నాన్నకు ఆరోగ్యంపై శ్రద్ధ ఎక్కువ. అందుకే చిన్నప్పట్నుంచీ నన్ను స్పోర్ట్స్ వైపు నడిపించారు. నేను స్విమ్మింగ్, బ్యాట్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌ని. నా ఫిజిక్ ఫిట్‌గా ఉండటానికి కారణం అదే. నాన్న ద్వారా అబ్బిన ప్రపంచజ్ఞానం నన్ను మిస్ ఇండియాగా నిలబెట్టింది. హీరోయిన్ అవుతానని మాత్రం అస్సలు అనుకోలేదు. ఓ విధంగా ఇదంతా మా నాన్న ఆశీర్వాదం' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి. వెంకటేశ్‌కి జోడీగా ఆమె నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్న విషయం




# తగ్గిన పుష్ప-2 టికెట్ ధరలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'పుష్ప2: ది రూల్'. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం అని తేడా లేకుండా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ సునామీ సృష్టిస్తున్న విషయం తెలిసిందే. కేవలం 3 రోజుల్లో ఈ చిత్రం రూ.600 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా టికెట్ రేట్లకు సంబంధించి మూవీ ప్రేక్షకుల నుంచి నెగిటివ్ వచ్చిన విషయం తెలిసిందే. బెనిఫిట్ షో టికెట్‌నే రూ.1250గా పెట్టిన చిత్రబృందం విడుదలైన తర్వాత టికెట్ రేట్లను సింగిల్ స్క్రీన్‌లో రూ.350గా.. మల్టీప్లెక్స్‌లో రూ.550గా పెట్టింది. దీంతో సాధారణ ప్రేక్షకులు ఈ సినిమాకు చాలా దూరమయ్యారు. ముఖ్యంగా ఒక ఫ్యామిలీ నుంచి నలుగురు ఈ సినిమాకి వెళ్లాలి అంటే సింగిల్ స్క్రీన్‌లో రూ.1380 అవ్వనుండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.2120లు కానుంది. దీంతో టికెట్ ధరలు మూవీపై చాలా ఎఫెక్ట్ పడ్డాయి. సోషల్ మీడియాలో అయితే టికెట్ ధరలపై సెటైర్లు , ట్రోలింగ్ ఓ రేంజ్‌లో జరిగింది. ఈ నేపథ్యంలో పుష్ప నిర్మాతలు దిగొచ్చారు. సోమవారం నుంచి ఈ సినిమా టికెట్ ధరలు తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. ఇక తగ్గిన ధరల బట్టి చూసుకుంటే.. సింగిల్ స్క్రీన్‌లో రూ.200 ఉండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.350గా ఉంది. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబరపడుతున్నారు. ఇప్పటి వరకు టికెట్ ధరలు చూసి భయపడ్డ ప్రేక్షకులు ఇకపై థియేటర్‌కు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# అలాంటి ప్రేమ మరొకటి లేదు

## వైరల్‌గా సమంత పోస్ట్

స్టార్ నటి సమంత తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య కొత్త బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. మరోనటి శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేశారు. వీరి వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పెడుతున్న పోస్ట్‌లు ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారాయి. నాలుగు రోజుల క్రితం అమ్మాయి, అబ్బాయి కుస్తీ పోటీలకు సంబంధించిన వీడియో షేర్ చేసిన సమంత.. తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.



# ఆ పాత్ర చేయడం ఎంతో అదృష్టం

బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ' నితీశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి భారీ బడ్జెట్‌తో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను రణ్‌బీర్ పంచుకున్నారు. "రామాయణ ప్రాజెక్ట్‌లో వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇది ఎంతో గొప్ప కథ. చిన్నప్పటినుంచి వింటూ పెరిగాం. ఎంతోమంది ప్రతిభావంతులైన కళాకారులు ఇందులో వర్క్ చేస్తున్నారు. నితీశ్ తివారి అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా ఈ చిత్రం విడుదల కానుంది. పార్ట్1లో నా భాగం షూటింగ్ పూర్తి చేశాను. త్వరలోనే పార్ట్2 చిత్రీకరణ కూడా మొదలవుతుంది. ఇలాంటి పాత్రలో నటించడం నాకు కల. ఈ చిత్రంతో ఆ కల నిజమైంది. మన భారతీయ సంస్కృతి, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప సినిమా 'రామాయణ" అని అన్నారు. ఇటీవలే ఈ సినిమా గురించి నిర్మాణ సంస్థ అధికారికంగా



# ది గర్ల్‌ఫ్రెండ్ టీజర్ రిలీజ్



యానిమల్, పుష్ప 2 ది రూల్ సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్‌లు అందుకుంది నేషనల్? క్రష్? రష్మిక మందన్నా. అయితే ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ చేస్తుంది ఈ భామ. రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. నయనం నయనం కలిసే తరుణం.. ఎదనం పరుగై పెరిగే వేగం. నా కదిలే మనసుని అడిగా సాయం. ఇక మీదట నువ్వే దానికి గమ్యం అంటూ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. స్టోరీ ఏం రివీల్ చేయకుండా టీజర్‌ను కట్ చేశారు మేకర్స్. ఇందులో రష్మిక బాయ్ ?ఫ్రెండ్‌గా దీక్షిత్ శెట్టి నటించబోతున్నాడు. గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**